RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 19 మార్చ్ 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:244

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

**ఏప్రిల్, మే నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు**

**వచ్చే మూడేళ్ల లో పట్టణ ప్రాంతాల్లోని ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇళ్లు**

**శాసన మండలి లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్: పేదవాడి ఆత్మ గౌరవానికి చిహ్నంగా నిలిచే ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం ఒకసారి చేసే కార్యక్రమం కాదని, ప్రతి సంవత్సరం కొనసాగించే శాశ్వత ప్రక్రియగా ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబధాల శాఖా మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మాయ మాటలు చెప్పదని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని ఆచరణలో చూపిస్తుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో పట్టణ ప్రాంతాలల్లోని ప్రతీ వార్డులో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. శాసన మండలిలో బుధవారం నాడు హౌసింగ్ పై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

"ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో రెండో విడత ఇళ్ల మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నాం. ఇప్పటికే మొదటి విడతలో ఇళ్ల మంజూరు జరగగా, మిగిలిన మూడు విడతలను కూడా దశలవారీగా పూర్తిచేస్తాం.

రాష్ట్రంలోని మారుమూల గిరిజన తండాలు, గూడాల్లో గతంలో ప్రారంభమై వివిధ స్థాయిలో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది. వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్లకు ఫ్లెక్సిబిలిటీ ఇచ్చి, లబ్ధిదారులకు అనుకూలంగా మార్పులు చేపడతాం.

లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి వివక్ష ఉండదు. కులం, మతం, పార్టీతో సంబంధం లేకుండా అత్యంత పేదలకే ప్రాధాన్యం ఇస్తాన్నాం. ఎక్కడైనా లోపాలు ఉన్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటాం.

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నాటికి సుమారు లక్ష ఇళ్లు పూర్తి కానున్నాయి. జూన్-జులై నాటికి మొదటి విడతలో మంజూరైన మూడు లక్షల ఇళ్లలో మెజారిటీ పూర్తి అవుతాయి.

పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని, పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం వాళ్ళు నివసిస్తున్న ప్రాంతానికి వీలైంత దగ్గరలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టడానికి కార్యాచరణ రుపొందిస్తున్నాం. గతంలో దూర ప్రాంతాల్లో నిర్మించిన 2దీ.ఎ ఇళ్లను లబ్ధిదారులు ఉపయోగించలేకపోయిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం.

అదేవిధంగా, 2దీ.ఎ పథకంలో పెండింగ్ బిల్లులలో 99% ఇప్పటికే చెల్లించామని, మిగిలినవాటిని కూడా త్వరలో క్లియర్ చేస్తాం. వివిధ దశల్లో ఆగిపోయిన 2దీ.ఎ ఇళ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందజేయడానికి ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం."

**త్వరలో డిజిటల్ మీడియా పాలసీ**

**శాసన మండలిలో మంత్రి పొంగులేటి**

వచ్చే రెండు, మూడు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకు రాబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యలపై శాసన మండలిలో మంగళవారం నాడు పలువరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గారు సమాధానం ఇచ్చారు. జర్నలిస్టు మిత్రులకు భద్రత కల్పించే విషయములో ఈ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయములో కొంత మంది లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు జారీచేస్తాం. ఎలాంటి బేషజాలాలకు పోకుండా మొదట విడుదల చేసిన జీ.ఓ. పై అన్ని జర్నలిస్టుల సంఘాల అభిప్రాయాలను, సూచనలను తీసుకొని జీ.ఓ.లో మార్పులు చేర్పులు చేసాము. డెస్క్ జర్నలిస్టులు మరో జర్నలిస్టులనే తేడ మా ప్రభుత్వానికి లేదన్నారు.

ఇండ్ల స్థలాల విషయములో కూడా సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఇప్పటికి ఈ విషయములో గౌరవ ముఖ్య మంత్రి గారు స్పష్టత ఇచ్చారని, న్యాయస్థానం పరిధిలో ఇబ్బందులు లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

## రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. గత సంవత్సరం ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని సీఎం గుర్తు చేశారు. ఈ ఏడాదిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం అన్నారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో తమ ప్రమేయం ఏమీ లేదు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ మార్చ్ 18 : మొయినాబాద్ డ్రగ్స్ కేసులో తమ ప్రమేయం ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యనమి ఈ విషయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. "మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేశాం" అని చెప్పారు. 2029లో తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సిఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని తెలిపారు. మహిళ రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదని అభిప్రాయపడ్డారు.

**జీతాలు తీసుకుంటూ సభకు రారా..**

**కేసీఆర్‌పై సీఎం ధ్వజం**

**వార్తా 2 లో**

## రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదు

**ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుంది**

**మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. ప్రధాని మోదీ**




న్యూఢిల్లీ మార్చ్ 18 : రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు. ఇవాళ ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు.రాజ్యసభలో సీనియర్ సభ్యులుగా ఉన్న మాజీ ప్రధాని దేవగౌడ, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే, ఎన్సీపీ నేత శరద్ పవార్‌పై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. ఆ ముగ్గురూ రాజకీయాల్లో మహాయోధులన్నారు. పార్లమెంట్ కోసం వారి సగం కన్నా ఎక్కువ జీవితాన్ని అంకితం చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వారు సభలకు హాజరువుతున్న తీరు, వారిలో అంకితభావం అసాధారణమైందన్నారు. కొత్తగా ఎంపికైన ఎంపీలు వారి నుంచి స్ఫూర్తి పొందాలని ప్రధాని ఆశించారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు.పార్లమెంట్ ప్రక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు.

**దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**వార్తా 3 లో**

## రాష్ట్ర సిగలో మరో మణిహారం

**22న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం**

**రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట కర్మాగార ప్రాంతం**

**ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు ప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**

**స్పీకర్, చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజాప్రతినిధులందరికి ఇప్పటికే ఆహ్వానాలు అందచేసిన మంత్రి తుమ్మల**

**వ్యవసాయం, పశుసంవర్ధక మరియు అనుబంధ రంగాలకు సంబంధించి ఏర్పాటు కానున్న 150 స్టాల్స్**

**22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం.**

హైదరాబాద్, మార్చి 18 : రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శన శాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.



రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి గార్లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

ఈ నెల 22న సాయంత్రం 4 గంటలకు గౌరవ ముఖ్యమంత్రి గారు నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు.

నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుంది.

రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్ధతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

## మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదు

**లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీని వ్యతిరేకిస్తున్నాం**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మార్చ్ 18 ;మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఇవాళ అసెంబ్లీలో మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై కేటీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. ముఖ్యంగా డీపీఆర్ (ణూ=) తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**మిగతా 2లో**

# ప్రజాబలం

19 మార్చ్ 2026 గురువారం


## నట్టింట్లో కల్తీ రక్కసి

భారతదేశంలో ఆహార కల్తీ రక్కసి కోరలు చాస్తున్నది. యేటా దేశవ్యాప్తంగా కల్తీ ఆహారం కారణంగా సుమా రు 70 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారనే చేదు నిజాన్ని గణాంకాలు వెల్లడిస్తు న్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం.. భారత్‌లో యేటా 10 కోట్ల మంది కల్తీ ఆహారం తీసుకుని అనారోగ్యానికి గురవుతున్నారు. ఇందులో 20 శాతం మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఫలితంగా నిల్వ ఉంచిన కలుషిత ఆహారం కొనుక్కుని తిని మరీ ప్రజలు రోగాలను కొనితెచ్చుకుంటున్నారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఆహార భద్రతా ప్రమాణా ల అమలులో ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్ల కాలం లో అట్టడుగు స్థానానికి పడిపోయింది. తెలు గు రాష్ట్రాల్లో పాల కల్తీ నిరంతరాయంగా సాగుతున్న ఒక ప్రమాదకర వ్యాపారంగా మారింది. పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి రోజూ వినియోగించే పాలు ఇప్పుడు విషపూరిత రసాయనాలతో నిండిపోతున్నాయి. పాల సాంద్రత పెంచేందుకు గంజి పొడిని వాడుతున్నారు.వంటగదిలో నిత్యం వినియోగించే పదార్థాలు, మసాలాలన్నీ ఇప్పుడు కల్తీ కాటుకు గురవుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు ప్రధాన పట్టణాల్లో తరచూ 'కల్తీ'కారుల అక్రమాలు వెలు గు చూడటం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల మైలార్‌దేవ్‌పల్లి, లాలాగూడల్లో అపరిశుభ్ర వాతావరణంలో తయారవుతున్న కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ కేంద్రాలపై పోలీసులు జరిపిన దాడులు ఒక ఎత్తయితే, బంజారాహిల్స్ వంటి సంపన్నుల నివాస ప్రాంతంలో 'ఫ్రైడ్ డెయిరీ' పేరిట సాగుతున్న కల్తీ నెయ్యి దందా మరో ఎత్తు.కేవలం అల్లం వెల్లుల్లి, నెయ్యి మాత్రమే కాదు.. మనం నిత్య ఇంట్లో వినియోగించే పాలు, కారం, నూనె నుంచి టీ పొడి చివరకు.. ప్రతీది నకిలీమయం అవుతుండటం ఆందోళనకరం. శంషాబాద్ జోన్ పరిధిలోని జల్‌పల్లి, పహాడీషరీఫ్ ప్రాంతాల్లో పట్టుబడి న కల్తీ పదార్థాల తయారీ కేంద్రాలను పరిశీలిస్తే, ఆహార భద్రత ప్రమాణాలను గాలికొదిలేసి, లాభార్జనే ధ్యేయంగా దందా సాగినట్లు స్పష్టమ వుతున్నది. కల్తీల వెనుక వాస్తవాలు అత్యంత దారుణంగా ఉన్నాయి.అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీలో అక్రమార్కులు కుళ్లిన అల్లం, తక్కువ నాణ్యత గల వెల్లుల్లికి తోడు.. జిగురు కోసం ప్రమాదకరమైన 'ఎక్స్‌జన్ గమ్ పౌడర్', రంగు కోసం సింథటిక్ రసాయనాలు, నిల్వ ఉండటానికి అధిక మోతాదులో సిట్రిక్ యాసిడ్ వాడినట్లు అధికారులు గుర్తించారు. ఈ పదార్థాలు మనిషి శరీరంలోకి వెళితే జీర్ణకోశ వ్యాధుల నుంచి మొదలుకొని దీర్ఘకాలంలో క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది.కల్తీ నెయ్యి విషయానికొస్తే, అక్రమార్కులు తక్కువ ధరకు లభించే పామాయిల్, డాల్డా, హైడ్రోజనేటెడ్ వెజిటబుల్ ఫ్యాట్స్‌ను ఆవు, గేదె పాల మీగడలో కలిపి తమదే స్వచ్ఛమైన నెయ్యి అని మార్కెట్లోకి వదులుతున్నారు. పాల ను చిక్కగా మార్చేందుకు వీరు యూరియా, డిటర్జెంట్ పొడి, గ్లూకోజ్, స్టార్చ్ పౌడర్లు వాడుతున్నట్లు తేలింది. ఈ నెయ్యిని వినియోగిస్తే కాలేయం దెబ్బతినడం, మూత్రపిండాల వైఫల్యం, గుండె సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అసలు ఈ కల్తీ మహమ్మారి ఇంతలా వేళ్లూనుకోవడానికి మారుతున్న జీవనశైలే ప్రధాన కారణమని విశ్లేషకులు చెప్తున్నారు. ఆధునిక కాలంలో 'ఇన్‌స్టంట్ ఫుడ్'పై మోజు, ఏ వంట అయి నా త్వరగా సిద్ధమైపోవాలనే ఆతృత.. కల్తీ కేటుగాళ్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇంట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసుకునే ఓపిక లేకపోవడం, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్ ద్వారా వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్ల వెంట పడటం వల్ల మనం తెలియకుండానే విషాన్ని కొని తెచ్చుకుంటున్నాంతక్కువ ధరకే దొరుకుతున్నాయని నాణ్యతను పట్టించుకోకుండా రోడ్డు పక్కన విక్రయించే విడి అల్లం పేస్ట్‌లు, లోకల్ బ్రాండ్ నెయ్యి ప్యాకెట్లను ఆశ్రయించడం ప్రాణాంతకం. హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో లాభాల కోసం ఇలాంటి కల్తీ ఉత్పత్తులనే వాడుతున్నట్లు యంత్రాంగం విచారణలో తేల డం గమనార్హం. కేవలం పోలీసుల దాడులు, అరెస్టులతోనే ఈ వ్యవస్థ ప్రక్షాళన కాదు. వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలిసాధ్యమైనంత వరకూ ఇంట్లో తయారు చేసుకునే పదార్థాలనే, వినియోగించు కోవడం ఉత్తమం. అధిక లాభాల కోసం సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ ముఠాలపై ప్రభుత్వాలు కఠిన చట్టాలను ప్రయోగించి, కల్తీ మహమ్మారికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పాలు తెల్లగా కనిపించేందుకు అక్రమార్కులు వైట్ పెయింట్ ను ఉపయోగిస్తున్నారు. నిల్వ ఉంచేందుకు ఫార్మాలిన్ వంటి రసాయనాలను వాడుతున్నారు. కేవలం లాభాపేక్షే ధ్యేయంగా నకిలీ పాల రైతులు అవతారమెత్తి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఒక పాడి గేదె పెంపకం దారు వద్ద రెండు మూడు గేదె లు ఉంటే 20 నుంచి 30 మంది వినియోగదారులు ఉంటున్నారు.ఈ అదనపు పాలు ఎక్కడ నుంచి వస్తున్నాయో దేవుడికే తెలియాలి. బజారుకొకటి ఉంటున్న ప్రైవేట్ పాల కేంద్రాలు కాస్త కొద్దీ పాలను విక్రయిస్తున్నాయి. ఈ కేంద్రాల్లో యూరియా బస్తా ల నిల్వలు కనిపిస్తున్నాయి. పంటలకు దొరకని యూరియా ఇక్కడ నిల్వ ఉండటం వెనుక అసలు పరమార్థం ఇదే.ల కల్తీ కోసం అక్రమార్కులు యూరి యా, ఫార్మాలిన్, డిటర్జెంట్లు, అమ్మోనియం సల్ఫేట్, కాస్టిక్ సోడా వంటి భయంకరమైన రసాయనాలను ఉపయోగిస్తున్నారు. పాల సాంద్రతను పెంచేందుకు గంజి పొడిని కలుపుతున్నారు. నీళ్లు కలిపిన పాలు చిక్కగా కని పించేందుకు సబ్బును ఉపయోగిస్తున్నారు. వైట్ పెయింట్ ని పాలలో కలపడం కల్తీ దారుల మితిమీరిన తెలివికి నిదర్శనం. వీటివల్ల మూత్రపిండాల వ్యాధులు, క్యాన్సర్, జీర్ణకోశ సమస్యలు తలెత్తుతున్నాయి. ఫార్మాలిన్ రసాయనం కాలేయం, మూత్రపిండాలపై హానికరమైన ప్రభావాన్ని చూపు తుంది.పాలలో లాక్టోమీటర్ పరీక్షలతో కూడా గుర్తించలేని విధంగా కార్బోహైడ్రేట్లు కలుపుతున్నారు. ఇంతటి ప్రమాదకర స్థితి నుంచి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆహార భద్రతా శాఖతో తరచూ ఆకస్మిక దాడులు నిర్వహించి కల్తీకి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి.





ఢిల్లీ: పార్లమెంట్ ఆవరణలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.
పాల్గొన్న ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, సురేష్ షెట్కర్, రఘురాం రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తదితరులు.

## మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు.మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు.ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని తెలిపారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారు అనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఫైవ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్లు చేయకుండా, బాధితులతో ప్రజల మధ్యే ప్రజెంటేషన్ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ హాజరుకాలేదని స్పష్టం చేశారు.మూసీ నదిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ ప్రజల పేరుతో భారీ ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేయాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అస్పష్టతకు నిదర్శనమని విమర్శించారు. మొదట 1,400 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి, ప్రస్తుతం 10,000 ఇళ్లకు పైగా నోటీసులు ఇవ్వడం ఎలా జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో సొంత జిల్లాలోనే ఇళు ్ల కూల్చివేస్తున్నా ఉప ముఖ్యమంత్రికి కనీస సమాచారం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, సరైన ప్రణాళిక లేదని, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఋణది) లోన్ కూడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ తయారీని 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి అప్పగించారని, ఈ కంపెనీని సింగపూర్, పాకిస్తాన్, భారతదేశంలోని అనేక సంస్థలు బ్యాన్ చేశాయని తెలిపారు. గతంలో ఇదే అసెంబ్లీలో డీపీఆర్ తయారీకి కనీసం 18 నెలలు పడుతుందని చెప్పి, ఇప్పుడు కేవలం రెండు నెలల్లో డీపీఆర్ సిద్ధమైందని చెబుతుండటం అనుమానాస్పదమని అన్నారు. రెండు నెలల్లో అద్భుతంగా డీపీఆర్ తయారు చేసి ఉంటే, దాన్ని ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి శ్రీధర్ బాబు సభలో చెప్పారని, కానీ బ్యాంక్ అధికారులను సంప్రదించగా జనవరి 23 నాటికి ఎలాంటి డీపీఆర్ తమకు అందలేదని, కాబట్టి రుణంపై ఎలాంటి అంగీకారం లేదని స్పష్టం చేశారని తెలిపారు. మార్చి 11న కూడా అదే విషయాన్ని ఏడీబీ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ప్రభుత్వం తన సమాచారాన్ని సరిదిద్దుకోవాలి లేదా కావాలనే ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నదా అనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## జీతాలు తీసుకుంటూ సభకు రారా.. కేసీఆర్‌పై సీఎం ధ్వజం



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి_**తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం రాష్ట్ర అభివృద్ధికి ఒక మార్గదర్శిగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా,భవిష్యత్తు తెలంగాణకు ఒకవిజన్‌డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు.**

**జీతాలు తీసుకుంటూ సభకు రారా.. కేసీఆర్‌పై సీఎం ధ్వజం**

హైదరాబాద్, మార్చి 18 : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం రాష్ట్ర అభివృద్ధికి ఒక మార్గదర్శిగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. ఈరోజు(బుధవారం) అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.

**గొప్ప విజన్‌ను గవర్నర్ ఆవిష్కరించారు..**

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచన కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ట ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసనసభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**కొందరిలో రాచరిక పోకడలు పోలేదు..**

అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రాజులు పోయినా, రాజ్యాలు పోయినా... కొందరిలో రాచరిక పోకడలు మాత్రం పోలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలే రాజులుగా మారి ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకులను ఎన్నుకుంటున్నారని చెప్పుకొచ్చారు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారని తెలిపారు. ప్రజలే తప్పు చేశారని అనుకుంటున్నారని అన్నారు. నియంత పోకడలను అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆగ్రహించారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి ప్రదర్శించారని ధ్వజమెత్తారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ. 1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీకి కేసీఆర్ హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై సరైన నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సూచించారు.

**కేసీఆర్ సభకు రావాలి..**

ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసుకున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ– ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసింహారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసింహారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని చెప్పుకొచ్చారు. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో ఒక పాలసీ డాక్యుమెంట్‌ను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని అన్నారు.

**తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ చదివారా..?..**

ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్ –2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా..? చూశారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మనం భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించకపోతే తర్వాత తరాలు మనల్ని క్షమించవని అన్నారు. ఇది నవశకానికి నాంది పలకాల్సిన సమయమని నొక్కిచెప్పారు. అధికారం కోల్పోయామనే దు:ఖమే తప్ప ప్రభుత్వానికి సహకరించాలనే ఆలోచన ప్రధాన ప్రతిపక్షానికి లేదని ఆగ్రహించారు. అందుకే ఎవరు అడ్డుపడినా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అన్నిరంగాల మేధావులతో సమన్వయం చేసుకుని తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించుకున్నామని వివరించారు. తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
మంగళగిరి బస్టాండ్ నుంచి దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు బస్సు ప్రయాణం
మంగళగిరి నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి నేతల ప్రయాణం
సుమారు 11 కిమీ మేర దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించనున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్
ప్రజా ప్రభుత్వం వచ్చాక దివ్యాంగులకు అందుతున్న సంక్షేమ పథకాలు, వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్
పథకం ప్రారంభం సందర్భంగా పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు, లబ్దిదారులు
ముఖ్యమంత్రి కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్













ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకంపై లబ్దిదారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి

దివ్యాంగులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

21 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది.

ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం నాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోంది.

నేను, పవన్ కళ్యాణ్, లోకేష్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి మీతో ప్రయాణించటం నాకు సంతృప్తిని ఇచ్చింది.

దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు.

గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశాం.

ట్రైసైకిళ్లతో పాటు మీ ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లు అందించాం.

దివ్యాంగులకు పింఛను కింద రూ.6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే.

రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్ ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నాం.

తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం.

రూ.33 వేలు ఏటా పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం.

ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం.

ఎలాంటి ఖర్చు లేకుండా 5 రకాల బస్సుల్లో దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.

పనులకు, అవసరాలకు ఖర్చు లేకుండా ప్రయాణం చేయవచ్చు.

నెలకు రూ.2 వేల దాకా మీ అందరికీ ఆదా అయ్యే అవకాశం ఉంది

మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి పనిచేస్తోంది మేమే.

భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని ఆలోచనలు చేస్తాం.

దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత బాగా జరుపుకోండి. అందరికీ ఉగాది శుభాకాంక్షలు.

దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నాం

ఎంత ఖర్చు చేస్తున్నామన్నది ముఖ్యం కాదు. దివ్యాంగులకు గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నాం

పథకంపై మీ అందరి స్పందన మాకు మరింత ఉత్సాహాన్ని, సంతోషాన్ని ఇస్తోంది.

కూటమి అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమే.

ఎక్కువ సమస్యలు ఎదుర్కొనే దివ్యాంగులకు అండగా నిలబడాలనే కూటమి పనిచేస్తోంది.

మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయి.

నేడు దివ్యాంగ శక్తితో లక్షల మందికి మేలు జరుగుతుంది.

దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చూసే మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను అభినందిస్తున్నాను.

## దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషి

ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల
ప్రైవేటురంగంలో పెట్టుబడుల ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన
దివ్యాంగ శక్తి పథకం లబ్ధిదారులతో ఆత్మీయ విందులో మంత్రి నారా లోకేష్
దివ్యాంగులతో మాటామంతీ
దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి లోకేష్

ఉండవల్లి: దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో సీఎం చంద్రబాబునాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో దివ్యాంగ శక్తి పథకం లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేష్.. తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశింబి, అన్నపూర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగుల గౌరవం పెంచాలి. వారిలో పట్టుదల ఎక్కువ. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యం. సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలి. ఇందుకోసం నేను పోరాడుతున్నాను.

ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల

కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీలను తీసుకు వస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది.

అమెరికా వెళ్లడం నా లైఫ్ లో బెస్ట్ డెసిషన్

స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతోంది. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదు. ఇంటర్ తర్వాత అమెరికా వెళ్లడం నా లైఫ్ లో బెస్ట్ డెసిషన్. నా సొంత కాళ్లపై నిలబడగలిగాను. దాదాపు 8 ఏళ్లు నేను యూఎస్ లో ఉన్నాను. చదువుతో పాటు ఉద్యోగం చేశాను. దీంతో అవగాహన వచ్చింది. సదరు దివ్యాంగుల యోగక్షేమాలను, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధిని ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్, సీఎం సందేశం వస్తున్నాయా అని వాకబు చేశారు. తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నివిధాల అండగా ఉంటామని మంత్రి లోకేష్ వారికి హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

# పోలవరం ప్రాజెక్టులోని వివిధ ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం

పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును అందించిన సీఎం
ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశానికి హాజరైన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు
ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...
పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి, నదులు అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగుతుంది
గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోలేదు. వరద నీటిలో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారు
రంపచోడవరం నియోజకవర్గం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేశాం.
ప్రాజెక్టు నిర్వాసితులు రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ ఇళ్లను, భూములను, త్యాగం చేశారు
ఈ ఉగాది పండుగను పురస్కరించుకుని నిర్వాసితుల ఖాతాల్లో రూ.226 కోట్లు జమ చేస్తున్నాం
వచ్చే ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తై మన అందరి కల సాకారం అవుతుంది.
గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రాం వాల్ దెబ్బతింది.
నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడుతున్నాం
వారం రోజుల్లో డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అవుతుంది. ప్రాజెక్టులో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి
21 నెలల్లో ప్రాజెక్టు పనులు వేగవంతం చేశాం.
2025 జనవరిలో సంక్రాంతి పండుగలో మొదటి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు ఇచ్చాం
దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశాం
ఇప్పుడు మూడో విడతగా ఉగాదిని పురస్కరించుకుని నిర్వాసితులకు రూ.226.6 కోట్లను చెల్లిస్తున్నాం
ఈ 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1943.53 కోట్లను చెల్లించాం.
ప్రాజెక్టు రెండు దశలుగా నిర్మితం అవుతోంది. తొలిదశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారు
75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయి. ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయి
2026 డిసెంబరు నాటికి వీటి నిర్మాణం పూర్తి అవుతుంది. ఇంకా రూ.3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉంది
ప్రతీ నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నాం. ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచాం
కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తోంది.
గత పాలనలో తప్పులు జరిగాయి. లబ్దిదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళు_న్నాం
పారదర్శకంగా నిర్వాసితులకు చెల్లింపులు చేస్తున్నాం. నిర్వాసితులు దళారులను నమ్మి మోసపోవద్దు.
మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం నాకు దక్కింది.
ఈ పుష్కరాల నిర్వహణ కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చ్ట?స్తాం
ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నా
ప్రాజెక్టు పూర్తికి మరో రూ.5 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఓ వంతెన కూడా నిర్మితం అవుతుంది.
పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులంతా ప్రజల హృదయాల్లో నిలిచి పోతారునిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్టు
నిర్వాసితులందరికీ న్యాయం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది
నిర్వాసితులంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంగా మేం పనిచేస్తున్నాం
గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయం చేసి కట్టిన డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయింది
ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టాం. కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను మార్చకుండా ఉంటే ప్రాజెక్టు పూర్తి అయిపోయేది
6-7 ఏళ్ల పాటు ప్రాజెక్టు ఆలస్యం అయిపోయింది. నిర్వాసితులు కూడా పూర్తిగా సెటిల్ అయ్యేవారు
ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారు
పోలవరం నిర్వాసితుల పట్ల మా ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉంది. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్మెంట్ కూడా చేస్తాం
నిర్వాసితుల నుంచి వచ్చే అభినందనలు మా అందరికీ గౌరవం. మీకు ఇచ్చిన నిధుల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను

తెలుగునూతన సంవత్సరం పరాభవ నామ ఉగాది సందర్భంగా తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్‌గౌడ్ లు తెలుగు ప్రజలకు తమ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యం, సంతోషాలు కలగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో సకాలంలో వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.
–తెలుగుదేశం ప్రకాశ్ రెడ్డి

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 18 : ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తహసిల్దార్లు, ఉపతహసిల్దార్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత గల



ప్రతి పౌరుడి వివరాలు ఓటరు జాబితాలు తప్పనిసరిగా నమోదు చేయాలని,అనర్హులు,డూప్లికేట్ నమోదు,మరణించిన, చిరునామా మారిన వారి వివరాల తొలగింపు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఆ దిశగా జిల్లా అధికారులు అవసరమైన మార్గదర్శకాలను అందించాలని తెలిపారు. ఫారం-6 (కొత్త ఓటరు నమోదు),ఫారం-7 (పేరు తొలగింపు),ఫారం-8 (సవరణ/మార్పు) దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటి సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని,అవసరమైన చోట ఆన్లైన్ నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వృద్ధులు,వికలాంగులు, బలహీన వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరగడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 18 : గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి హాజరై జిల్లాలో పని చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు,స్త్రీ వైద్య నిపుణుల దగ్గర ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ...లింగ నిర్ధారణ




పరీక్షలు చేయడం,అడగడం చట్టరీత్యా నేరమని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని,ఇందులో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల పర్యవేక్షణ,తనిఖీలు,రికార్డులు, సి సెక్షన్ ఆడిట్,తల్లులకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పిసిపి యాంటీ యాక్ట్ పుస్తకము,స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో ఎలాంటి ఫోటోలు ఉండరాదని, స్కానింగ్ కు వచ్చే గర్భిణులకు సౌకర్యములు కల్పించాలని, లింగ నిర్ధారణ పైన అవగాహన కార్యక్రమాల గోడ ప్రతులను అతికించాలని,ఆసుపత్రి సర్టిఫికెట్లు,సేవల సంబంధిత రుసుముల వివరాలు గోడపై ప్రదర్శించాలని తెలిపారు. నూతన స్కానింగ్ మెషిన్ కొనడానికి ముందుగానే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని,పాత మిషన్ తీసివేయాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి సర్టిఫికెట్ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులందరూ సహకారం అందించాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను సందర్శించి లోపాలు ఉన్న వారికి మెమోలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరములలో లింగ నిర్ధారణ పరీక్షల పైన అవగాహన కార్యక్రమాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ శ్రీ, డాక్టర్ ప్రసాద్,డాక్టర్ సుధాకర్, కమిటీ సభ్యులు డాక్టర్ రాజ్ కిరణ్,రాంప్రసాద్,డాక్టర్ ప్రశాంతి, సీనియర్ అసిస్టెంట్ హారిక, లింగారెడ్డి,లక్ష్మణస్వామి,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,జిల్లా పౌర సంబంధాల శాఖ సిబ్బంది సంపత్,వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి చంద్రయ్య



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 18 : 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలో కొనసాగుతున్న కార్యక్రమం పురోగతిని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్లో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి శుభ్రత పనుల నిర్వహణ తీరుపై స్థానిక ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా కాలువలు పొంగి పొర్లడంతో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడంతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఇంటి నిర్మాణంలో అవలంబించవలసిన నిబంధనలను లబ్ధిదారులకు వివరించాలని అధికారులను సూచించారు. అంగన్వాడీ, సీతారాంపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాస స్థితిగతులను తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు సంబంధించి ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని,మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 18 : 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు,నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు,అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియమించడం జరిగిందని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి సందర్శించి అదనపు తరగతి గదులు,భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ... పాఠ్యాంశాలలో వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల కొరకు వేసవిలో సమ్మర్ క్యాంప్ లు




నిర్వహించడం జరుగుతుందని,ఈ శిబిరాలలో పాటలు, ముత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రామ్ నగర్ ప్రాంతంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి వార్షిక పరీక్షల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ,తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధులలో సమయపాలన పాటించాలని తెలిపారు. కార్యాలయ టైపిస్ట్ ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు కావడంపై షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారిని ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ, భోజన శాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలలోని భోజనశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలించి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. ఆర్.ఓ. ప్లాంట్ ను పరిశీలించి విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో యువ రైతు మృతి



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 18 : విద్యుదాఘాతం వలన జరిగిన ప్రమాద మరణానికి సంబంధించిన యూవ రైతు మృతి చెందినట్టు దండేపల్లి ఎస్సై తహసీనుద్దీన్ తెలిపారు. వ్యవసాయ భూమిలో మోటారును నడుపుతుండగా విద్యుత్ షాక్కు గురై తన భర్త దాసరి చంద్రశేఖర్ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. సమయంలో కౌలుకు తీసుకున్న పొలానికి నీళ్లు పెడుతున్న నంబాల గ్రామానికి చెందిన 28 ఏళ్ల రైతు మృతి చెందాడు. మరణంపై కుటుంబ సభ్యులు ఎలాంటి అనుమానం వ్యక్తం చేయలేదు కేసును మూసివేయాలని పోలీసులను కోరారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...దండేపల్లి మండలంలోని నంబాల గ్రామానికి చెందిన దాసరి చంద్రశేఖర్ భార్య దాసరి అనుష ఫిర్యాదు. మేరకు దాసరి చంద్రశేఖర్ వయసు 28 సంవత్సరాల గల,హనుమాన్ మాలను ధరించి ఉన్నారు. ఈ సంవత్సరం మా గ్రామానికి చెందిన 40 ఏళ్ల తుమ్మల సత్యనారాయణ దగ్గర సుమారు 2 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నారు. ఎప్పటిలాగే,ఈ రోజున ఉదయం సుమారు 7:00 గంటలకు,నా భర్త ప్రార్థనలు చేయడానికి గ్రామ దేవాలయానికి వెళ్లి,ఆ తర్వాత పంటకు నీరు పెట్టడానికి గ్రామం శివార్లలోని కౌలు పొలానికి వెళ్లారు. నా భర్త ఉదయం 10:30 గంటలకల్లా ఇంటికి తిరిగి రాకపోవడంతో,నేను చాలాసార్లు ఫోన్ చేశాను,కానీ ఎటువంటి స్పందన రాలేదు. నా భర్తను వెతకమని నా మామగారైన దాసరి సత్యనారాయణను పొలానికి పంపాను. మా మామ పొలం నుండి నాకు ఫోన్ చేసి,నా భర్త నన్ను చంద్రశేఖర్ విద్యుత్ షాక్తో చనిపోయారని తెలియజేశారు.

నేను కుటుంబ సభ్యులతో కలిసి పొలానికి వెళ్లిచూడగా,వ్యవసాయ క్షేత్రంలోని విద్యుత్ మోటారు దగ్గర విద్యుత్ షాక్కు గురై నా భర్త చనిపోయిడు అని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దండేపల్లి ఎస్సై తహసీనుద్దీన్ తెలిపారు.

# డ్వాక్రా మహిళా సంఘాల డబ్బులు స్వాహా చేసిన గ్రామ దీపిక

వైరా ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో డ్వాక్రా మహిళా సంఘాల గ్రూపు సభ్యుల వద్ద నుండి డబ్బులు వసూలు చేసి బ్యాంకుకు చెల్లించకుండా గ్రామ దీపిక సొంత అవసరాలకు వాడుకుంది. గ్రామ దీపిక పరిధిలో సుమారు 15 డ్వాక్రా సంఘాలు వున్నాయి. గ్రామ దీపిక ఆదూరి సమాధానం ను మహిళా సంఘాల సభ్యులు నిలదీసారు. శ్రీనిధి డబ్బులు సొంత అవసరాలకు గ్రామదీపిక వాడుకుందని ఆరోపించారు. ఓ మహిళా సంఘం సభ్యులు బ్యాంకుకు వెళ్లి స్టేట్మెంట్ తీసుకోవడంతో భాగోతం బయటపడింది. గ్రామ దీపిక మోసం చేసిందని స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు.

## జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -18 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు టి. సృజన, వి. వినాయక్ లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 8008429738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతో పాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామన్నారు. కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఎస్సీ నిరుద్యోగ యువతకు భారీ ఉపాధి అవకాశాలు

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 18:**జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్. మేడ్చల్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలు చేయుటకు ప్రత్యేక బ్యాంకర్ల (డీసీసీ) సమావేశము ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధ్యక్షతన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తేదీ 18.03.2026 న జరిగినది. ఈ సమావేశంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ యాక్షన్ ప్లాన్ కింద ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా యూనిట్ల స్థాపన చేపట్టుటకు కార్యాచరణను బ్యాంకర్ల సమావేశంలో చర్చించడం జరిగినది.

1.00 లక్ష రూపాయల విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన యూనిట్లు 90% సబ్సిడీతో అందించబడుచున్నవి. ప్రస్తుతం గిగ్ వర్కర్లుగా ఆన్ లైన్ ప్లాట్ ఫార్మ్ అయినటువంటి జొమాటో, స్విగ్గి, ర్యాపిడో మొదలైన వాటిలో పనిచేస్తున్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని అదనపు కలెక్టర్ గారు తెలియజేయడం జరిగినది. 3.00 లక్షల రూపాయల విలువ గల గూడ్స్/ప్యాసింజర్ త్రీ వీలర్ యూనిట్లు 70% సబ్సిడీతో మంజూరు చేయబడతాయి. ఈ వాహనాల ద్వారా వారు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా 3.00 నుండి 7.00 లక్షల విలువ గల సోలార్ యునివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు 60% సబ్సిడీతో మంజూరు చేయబడతాయి. ఈ పథకం ద్వారా ముఖ్యంగా ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఉంచారు. షెడ్యూల్డు కులాల రైతులు సోలార్ యునివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు ఈ పథకం కింద 215 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 106 త్రిచక్ర వాహనాల యూనిట్లు మరియు 22 సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు కేటాయించబడినట్లు తెలిపారు. ఈ యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయడంలో బ్యాంకర్లు చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు.

అలాగే, షెడ్యూల్ ప్రకారం ఆఖరు తేదీ 24.03.2026 లోగా అర్హులైన ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని, బ్యాంకులు వాటిని వేగంగా పరిశీలించి రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించడంపై బ్యాంకార్లు, అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారు ఆదేశించడమైనది.

ఈ ప్రత్యేక బ్యాంకర్ల సమావేశానికి శ్రీ కె. బాబు మొజెస్, కార్యనిర్వాహక సంచాలకులు, ఎస్సీ కార్పొరేషన్ మరియు శ్రీ సి. శివ ప్రసాద్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ల ఆధ్వర్యంలో SBI, UBI, CANARA Bank, PNB, TGVB మొదలైన బ్యాంకులకు సంబంధించి జిల్లా కంట్రోలర్లు మరియు కొఆర్డినేటర్లు హాజరవడం జరిగింది.

## రైతులకు కాంగ్రెస్ ఖాళీ హామీలు -- తాడూరి శ్రీనివాస్



హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర ప్రతినిధి మరియు మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో మాట్లాడుతున్నప్పటికీ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

2 లక్షల రుణమాఫీ హామీ అమలు చేయకపోవడం, అలాగే రైతు భరోసా పథకం నిలిచిపోవడంపై సమాధానం చెప్పాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మాటలు "నిజాయితీ లేని నాటకం" అని ఆయన వ్యాఖ్యానించారు.

"బీజేపీపై ఉపన్యాసాలు ఇవ్వడం ఆపి, తెలంగాణ రైతులకు నిజంగా సేవ చేయండి" అంటూ ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతో గ్రామీణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ రాజకీయ నాటకాలలో నిమగ్నమై ఉండగా, బీజేపీ నాయకులు మాత్రం ప్రజలతో కలిసిమెలిసి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

## ఎట్టకేలకు సింగూరు కాలువ పనులు ప్రారంభం

### కాల్వ సిసి లైనింగ్ పనులు ప్రారంభం అంతలోనే వర్షాలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 18 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** సింగూరు ఎడమ కాలువ సిసి లైనింగ్ పనులు, జూన్ నాటికి పూర్తి చేయాలని, అధికారులను మంత్రి ఆదేశించారు, దీనిపై పలుమార్లు సమీక్షలు సైతం నిర్వహించారు, ఫలితంగా మంగళవారం సింగూర్ ఎడమ కాలువ పనులు, సీసీ లైనింగ్ వేసేందుకు, ప్రయత్నించారు, కానీ అకస్మాత్తుగా, వడగళ్లతో కూడిన భారీ వర్షం కురవడంతో, సీసీ లైనింగ్ పనులకు అంతరాయం కలిగింది, ఒకవైపు వర్షం కురుస్తుండడంతో, కాలువలో మిషిండ్లు బురదలో చిక్కుకున్నాయి, దీంతో ఈ రెండు మూడు రోజుల వరకు, పనులు జరగకపోవచ్చు అని చెప్పవచ్చు, పైగా ఈనెల 21, వరకు తెలంగాణలో, భారీ వర్షాలు ఉంటాయని, వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు, దీన్ని బట్టి చూస్తే దాదాపుగా, ఏప్రిల్ వరకు, పనులు ప్రారంభమయ్యే అవకాశం మాత్రం కనిపించడం లేదు, అదే గనుక జరిగితే, ఏప్రిల్ లో సైతం వర్షాలు కురిసే అవకాశం అధికంగా ఉంటాయి, దీంతో సింగూర్ కాలువల సీసీ లైనింగ్ పనులు, పూర్తి అయ్యే దానికి, సందేహాలు వ్యక్తం అవుతున్నాయి,

## బీఆర్ఎస్ పాఠాలు నేర్చుకోదా?

హైదరాబాద్, మార్చి 18, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం అలసత్వంతో తనకు తాను చిక్కులు కొని తెచ్చుకుంటోంది. పైలట్ రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో అడ్డంగా దొరికినా మీన మేషాలు లెక్కపెడుతూ ఈరోజు షోకాజ్ నోటీసులు జారీ చేయడం ఆ పార్టీ ప్రజల్లో పలుచనగా మారిందనే చెప్పాలి. మొయినా బాద్ ఫామ్ హౌస్ అనేది పైలట్ రోహిత్ రెడ్డిది. అక్కడ పోలీసులపై కాల్పులు జరపడమే కాకుండా డ్రగ్స్ వాడారని నిర్ధారణ అయింది. ఈ డ్రగ్స్ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటున్న పుట్టా మహేశ్ కు తెలుగుదేశం పార్టీ వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కానీ బీఆర్ఎస్ నేడు నింపాదిగా నోటీసులు ఇవ్వడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అసలే అంతంత మాత్రంగా ఉన్న బీఆర్ఎస్ అగ్రనాయకత్వం వెంటనే చర్యలు తీసుకుని ఉంటే ఈ అపవాదును ఎదుర్కొనే అవకాశం ప్రత్యర్థులకు ఇచ్చి ఉండదు. పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ పార్టీ ఉదంతం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. మొయినాబాద్ ఫామ్ హౌస్ ఘటనలో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పట్టుబడటం బీఆర్ఎస్ పార్టీని ఆత్మరక్షణలో పడేసింది.

## దంచి కొట్టిన వనగండ్ల వాన పాడైన పలు రకాల పంటలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 18 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండలంలో మంగళవారం సాయంత్రం, భారీ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వనగండ్ల వర్షం కురిసింది, ఈ అకాల వర్షాల వల్ల రైతులు, తమ బోరు బావుల వద్ద, పలు రకాల పంటలను సాగు చేశారు, 15 రోజులు అయితే తమ పంటలు చేతికి వచ్చేవని, పలు గ్రామాలు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఎక్కువ శాతం రైతులు జొన్న పంటను సాగు చేశారు, ఈ అకాల వర్షాల వల్ల, జొన్న పంట రంగు మారే అవకాశం ఉందన్నారు, దీంతో ఈ రంగు మారిన పంటకు, మార్కెట్లో కనీస మద్దతు ధర రాదన్నారు, కావున వర్షం వల్ల దెబ్బతిన్న పంటలను, ప్రభుత్వం, కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని, పలు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.....

## నందిగామలో ఆర్డీవో బదిలీ...

ఎన్టీఆర్ జిల్లా నందిగామ రెవిన్యూ డివిజన్‌కు చెందిన ఆర్డీవో ఐ. బాలకృష్ణ బదిలీ అయ్యారు. ఆయనను పల్నాడు జిల్లా నరసరావుపేటకు ఆర్డీవోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నందిగామ సబ్ డివిజన్ ఆర్డీవోగా కొనసాగుతున్న బాలకృష్ణను కొత్త బాధ్యతల కోసం పల్నాడు జిల్లాకు తరలించారు. ఇక నందిగామ సబ్ డివిజనల్ కార్యాలయానికి నూతన ఆర్డీవోగా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే విషయం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. త్వరలోనే కొత్త అధికారిని నియమించే అవకాశముందని సమాచారం. ఈ బదిలీతో నందిగామ రెవిన్యూ విభాగంలో పరిపాలనా మార్పులు చోటుచేసుకున్నాయి. అధికారులు త్వరలోనే కొత్త ఆర్డీవో బాధ్యతలు చేపడతారని తెలిపారు.


## షెడ్యూల్డ్ కులముల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

### జిల్లా షెడ్యూల్డ్ కలముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 18 :** జిల్లాలోని షెడ్యూల్ కులమునకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా షెడ్యూల్డ్ కలముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. 2 వీలర్ ను 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 1 లక్ష రూపాయలతో 185 యూనిట్లు, ఈ. వి. త్రిచక్ర వాహనం (సరుకు రవాణా/ప్రయాణికుల రవాణా) ను 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కలిపించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయలతో 91 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం ను 60 శాతం రాయితీ, 40 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయల నుండి 7 లక్షల రూపాయల వరకు 19 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత), ఆదాయ ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా జారీ, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు లోబడి),వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయసు 21-50 సం.లు, వ్యవసాయ పథకాలకు 21-60 సం.లు ఉండాలని తెలిపారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు), షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలు/ గిగ్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంపు సెట్ కోసం కనీసం 2 ఎకరాల భూమి అవసరం), బోరు బావి, నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సదరం సర్టిఫికెట్ (దివ్యాంగుల కొరకు), పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ లోగా ాదీవీమీా పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని సరైన ధ్రువపత్రాలు జత చేసి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్-3ఎ బ్లాక్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 'రంజాన్ తోఫా' పంపిణీ



**రాజన్న సిద్దిపేట జిల్లా, మార్చి 18 (ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులో మున్సిపల్ వైస్ ఛైర్మన్ దార్ల సందీప్ ఆధ్వర్యంలో ముస్లిం నిరుపేదల కుటుంబాలకు బుధవారం 'రంజాన్ తోఫా' పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వార్డులోని నిరుపేదలకు నిత్యావసర వస్తువుల కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, పండుగల వేళ పేదలకు అండగా నిలిచే సంప్రదాయాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. వారి ఆలోచనలకు అనుగుణంగానే ఈరోజు 34వ వార్డులో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఎదుటివారికి సహాయం చేయాలనే గొప్ప మార్గాన్ని అల్లా చూపారని, దాతృత్వ హృదయంతో ఇటువంటి పనులు చేయడం సంతృప్తిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యోత్సవ్--26 పోస్టర్ ఆవిష్కరణ







**ఖమ్మం ప్రతినిధి మార్చి 18 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక పొన్నెకల్లు లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 25, 26 తేదీలలో నిర్వహించనున్న జాతీయస్థాయి టెక్నికల్ మరియు కల్చరల్ ఫెస్ట్ శ్రీ చైతన్యోత్సవ్ --26 పోస్టర్‌ను కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక ఆవిష్కరించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.


ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ కలర్స్ ఆఫ్ సెలెబ్రేషన్స్ అనే థీమ్‌తో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలో విద్య, వినోదం, సేవ అనే మూడు అంశాలను సమన్వయం చేస్తూ విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా, సాంకేతిక ప్రతిభలను వెలికి తీసే వేదికగా ఈ ఉత్సవం నిలుస్తుంది అని, ఇది విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు కళాశాల డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య మాట్లాడుతూ ఈ శ్రీ చైతన్యోత్సవ్ --26 లో భాగంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో బ్లడ్ డొనేషన్ క్యాంప్, అనాధాశ్రమాల సందర్శన క్రీడలు,పోస్టర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, కోడింగ్ వంటి పోటీలు మరియు పలు సాంకేతిక మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ శ్రీ చైతన్యోత్సవ్--26 ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా ఎంపీ రఘు రామిరెడ్డి విద్యా రంగ ప్రముఖులు, సినీ రంగ ప్రముఖులు, సాఫ్ట్వేర్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొననున్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు డీన్ డాక్టర్ వి. సుదర్శన్ ఏవో వైశాలి ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ డిప్లొమా ఇన్‌చార్జి ప్రొఫెసర్ కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ చార్యులు సురేష్ శ్రీకుమార్ తదితరులు, అలాగే అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## సరదా కోసం ఈతకు వెళ్లి ప్రమాదానికి గురి కావొద్దు

## పిల్లలు పెద్దవారి సమక్షంలో ఈతకు వెళ్ళండి

## “జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ “



**ప్రజాబలం కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18 :** ఆసిఫాబాద్ పాఠశాల విద్యార్థులకు ఒంటిపూట బడులు ప్రారంభమయిన నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లే విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశముందని హెచ్చరించారు. నీటి లోతు తెలియక జారి పడే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. పిల్లలకు ఈత నేర్పించాలనుకుంటే తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. ప్రమాదాలు జరిగాక స్పందించటానికి బదులుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు.

గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు సమష్టిగా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచి చదువు మరియు ఇతర సానుకూల కార్యకలాపాలపై దృష్టి పెట్టేలా చేయాలని ఎస్పీ సూచించారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన రోడ్డు భద్రత మహిళల భద్రత సిసి కెమెరా ప్రాముఖ్యత



**ప్రజాబలం ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18:** సర్పంచులు కౌన్సిలర్లు తమ గ్రామ పరిధిలోని గ్రామాలను వార్డులను గంజాయి రహితంగా మార్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ గార్డెన్ లో మాదకద్రవ్యాల నిర్మూలన రోడ్డు భద్రత మహిళల భద్రత సిసి కెమెరా ప్రాముఖ్యతకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు కార్యక్రమంలో భాగంగా పోలీస్ రవాణా వైద్య ఇతర శాఖల అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలన రోడ్డు భద్రత సిసి కెమెరాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషిచేసి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడదామని కార్యక్రమానికి హాజరైన వారి అందరితో కలిసి కలెక్టర్ ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు.

# జగ్గారెడ్డికి పీసీసీ సాధ్యమేనా



హైదరాబాద్, మార్చి 18, తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అంతర్గత పరిణామాల్లో ఎప్పుడూ ఏదో ఒక ఆసక్తికర చర్చ జరుగుతూనే ఉంటుంది. తాజాగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. టీపీసీసీ అధ్యక్ష పదవికి జగ్గారెడ్డి సరైన అభ్యర్థి అని, ఆయనకు ఆ బాధ్యతలు అప్పగిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని కోమటిరెడ్డి అభిప్రాయపడ్డారు.అసెంబ్లీ లాబీల్లో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. “జగ్గారెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా నియమించాలి. ఆయన ఒక మాస్ లీడర్. ప్రజల్లో ఉంటూ, ప్రజల కష్టాలను తీర్చే నాయకుడు” అని ఆయన పేర్కొన్నారు. కేవలం కోమటిరెడ్డే కాకుండా, మరో సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా గతంలో జగ్గారెడ్డిపై ప్రశంసలు కురిపించడం గమనార్హం.జగ్గారెడ్డిని కోమటిరెడ్డి ‘మరో పీజేఆర్’ అని అభివర్ణించారు. హైదరాబాద్ రాజకీయాల్లో పీజేఆర్ ఎలాగైతే పేదల పెన్నిధిగా పేరు తెచ్చుకున్నారో, జగ్గారెడ్డి కూడా అదే తరహాలో ఆపదలో ఉన్నవారికి తక్షణమే స్పందిస్తారని కోమటిరెడ్డి చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉండేవారికి ప్రజలతో మమేకమయ్యే గుణం ఉండాలని, అది జగ్గారెడ్డిలో పుష్కలంగా ఉందని ఆయన వాదన.జగ్గారెడ్డికి పీసీసీ పగ్గాలు అప్పగిస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా 100 సీట్లు వస్తాయని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కేడర్‌ను ఉత్సాహపరచడంలో, ప్రత్యర్థులపై గట్టిగా విరుచుకుపడటంలో జగ్గారెడ్డికి ప్రత్యేక శైలి ఉంది. ఈ దూకుడు స్వభావం పార్టీకి క్షేత్రస్థాయిలో మేలు చేస్తుందని సీనియర్ నేతలు భావిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు కొత్తేమీ కాదు. అయితే, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి ఉద్ధండులు జగ్గారెడ్డి పేరును ప్రతిపాదించడం వెనుక ఒక వ్యూహం కనిపిస్తోంది. సీనియర్లందరినీ కలుపుకుని పోయే సత్తా, అదే సమయంలో అధిష్టానం వద్ద గట్టిగా మాట్లాడగలిగే చొరవ జగ్గారెడ్డికి ఉన్నాయని వారు నమ్ముతున్నారు.పీసీసీ అధ్యక్షుడి ఎంపిక అనేది పూర్తిగా ఏఐసీసీ పరిధిలోని అంశం. పైగా ఇటీవలే మహేశ్ కుమార్ గౌడ్ కు పీసీసీ పగ్గాలు అప్పగించింది అధిష్టానం. ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యే వరకూ పీసీసీ పీఠం రేవంత్ రెడ్డి దగ్గర ఉండేది. ఆ తర్వాత మహేశ్ గౌడ్ కు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికిప్పుడు పీసీసీని మారుస్తారని ఆశించడం అత్యాసే అవుతుంది. అయితే కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి నేతలు జగ్గారెడ్డి కోసం ప్రయత్నిస్తున్నట్టు అర్థమవుతోంది.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు వరకూ ఆయన్ను తీవ్రంగా వ్యతిరేకించారు జగ్గారెడ్డి. ఆయనపై ఎన్నోసార్లు నేరుగా విమర్శలు కూడా గుప్పించారు. అలాంటి వ్యక్తికి రేవంత్ రెడ్డి సీఎంగా ఉండగా పీసీసీ బాధ్యతలు అప్పగిస్తారా అనేది అనుమానమే.పైగా సీఎం సీట్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఉన్నప్పుడు, పీసీసీని మరో రెడ్డి ఇస్తారని ఆశించడం కూడా అత్యాశే. కాబట్టి ఇప్పటికిప్పుడు పీసీసీలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. కాలం కలిసొస్తే జగ్గారెడ్డికి ఎమ్మెల్సీ లేదా సలహాదారు పదవి లాంటివి ఇవ్వొచ్చేమో కానీ పీసీసీ మాత్రం దక్కకపోవచ్చు.మొత్తానికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త చర్చకు తెరలేపాయి. జగ్గారెడ్డిని ‘మానవత్వం ఉన్న మనిషి’గా, ‘ధైర్యవంతుడైన నాయకుడి’గా చిత్రించడం ద్వారా ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించాలనే డిమాండ్‌ను కోమటిరెడ్డి బలంగా వినిపించారు. అయితే.. ఇప్పట్లో ఆయన కోరిక నెరవేరకపోవచ్చు.

# రహస్య సమావేశాల కలకలం

హైదరాబాద్, మార్చి 18, అధికార పార్టీ ఎమ్మెల్యేల రహస్య సమావేశం. పైగా మంత్రి పదవి రాలేదన్న అసంతృప్తితో.. రగిలిపోతున్న ఓ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన సీక్రెట్ మీటింగ్. ఇప్పుడీ వార్త. తెలంగాణ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది.

మొత్తం 15 మంది ఎమ్మెల్యేలకు ఆహ్వానం. 9 మంది ఎమ్మెల్యేలు హాజరు. వచ్చిన వాళ్లతో సీక్రెట్ డిన్నర్ మీటింగ్. అవును..తెలంగాణ రాజకీయాల్లో ఇదే ఇప్పుడు పొలిటికల్ సెన్సేషనల్ టాపిక్. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహచర ఎమ్మెల్యేలతో రహస్య సమావేశం నిర్వహించారన్న టాక్ అధికార కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది. మంత్రి పదవి రాలేదని తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న రాజగోపాల్ రెడ్డి..ఎమ్మెల్యేలతో సీక్రెట్ మీటింగ్ వెనుక ఆంతర్యం ఏమై ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది.చాలా కాలంగా మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న రాజగోపాల్ రెడ్డి..అమాత్య యోగం దక్కకపోవడంతో ఎప్పటికప్పుడు తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ వస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ జరిగినప్పుడల్లా తనకు క్యాబినెట్‌లో చోటు దక్కుతుందని భావించినా నిరాశే ఎదురవుతూ వస్తోంది. దీంతో తనకు మంత్రి పదవి రాకుండా సీఎం రేవంత్ రెడ్డే అడ్డు కాలు వేస్తున్నారని ఆగ్రహంగా ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. పబ్లిక్ దయాస్ అయినా..మీడియాతో ఆఫ్ ది రికార్డులో మాట్లాడినా బ్లాస్టింగ్ కామెంట్స్ చేస్తూ..చర్చకు, రచ్చకు తెరలేపుతున్నారాయన.మునుగోడు ప్రజల ఆశీర్వాదంతో త్వరలోనే తనకు మంత్రి పదవి వస్తుందని ఆశిస్తున్నట్లు ఈ మధ్యే చెప్పారు రాజగోపాల్ రెడ్డి. ఒకవేళ మంత్రి పదవి రాకపోతే డైరెక్టుగా సీఎం అవుతానంటూ వ్యాఖ్యనించారు. ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి పదవి ఇవ్వాలని పరోక్షంగా సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. తాను ఇంకా వేచి చూస్తానని..పదవి కోసం తన బాధ కాదని అన్నారు.

అభివృద్ధే తన లక్ష్యమని..తనను మంత్రిని చేయకపోతే సీఎం కావటమే తన టార్గెట్ అని కుండబద్దలు కొట్టి చెప్పారు.రాజగోపాల్ రెడ్డి చేసిన ఈ కామెంట్స్ గత కొన్ని రోజులుగా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. ఇలాంటి సిచ్యువేషన్‌లో ఇప్పుడు సీక్రెట్ డిన్నర్ మీటింగ్ అధికార కాంగ్రెస్‌లో కలకలం రేపుతుంది.

నాలుగు రోజుల క్రితం రాజగోపాల్ రెడ్డి పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రహస్యంగా సమావేశం అయ్యారని తెలుస్తోంది. మొత్తం 15 మంది ఎమ్మెల్యేలకు ఆహ్వానం పంపగా 9 మంది ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి మీటింగ్‌కు హాజరైనట్లు చెబుతున్నారు. మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 9 మంది ఎమ్మెల్యేలతో ఆయన సీక్రెట్‌గా భేటీ అయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో జరిపిన సీక్రెట్ డిన్నర్ మీటింగ్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏం మాట్లాడారన్నదే ఇంట్రెస్టింగ్‌గా మారింది.మంత్రి పదవి ఇవ్వకపోతే తానే ముఖ్యమంత్రి అవుతానన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు, 9 మంది ఎమ్మెల్యేలతో రహస్య సమావేశానికి ఏమైనా సంబంధం ఉందా? అన్న కోణంలో రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇది సాధారణ సమావేశమేనా లేదంటే కొత్త రాజకీయ సమీకరణాలకు కేంద్ర బిందువు కాబోతోందా అన్న సందేహాలకు తావిస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి పార్టీని వీడబోతున్నారన్న ప్రచారం జరుగుతున్న వేళ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రహస్య మీటింగ్ పెట్టడం ఆ పార్టీలో కాక రేపుతోంది.మంత్రి పదవి దక్కితేనే రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తి చల్లారే పరిస్థితి ఉందంటున్నారు

లీడర్లు. ఆయనకు అమాత్యయోగం కల్పిస్తే ప్లస్ ఎంత మైనస్ ఎంత బేరీజు వేసుకుంటున్నారట హస్తం పార్టీ పెద్దలు. ఇలాంటి నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డి సీక్రెట్ మీటింగ్ ఎజెండా ఏంటి..అందులో ఏయే అంశాలపై చర్చించారనేది ప్రస్తుతానికి అయితే ఉత్కంఠగా కొనసాగుతోంది. తేడా వస్తే ఎంతకైనా సిద్ధమని చెప్పేందుకే ఈ మీటింగ్ కోమటిరెడ్డి పెట్టారా అన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. ఈ మీటింగ్ కు వెళ్లిన ఎమ్మెల్యేలెవరని అటు ఇంటెలిజెన్స్..ఇటు మిగతా ఎమ్మెల్యేలు ఆరా తీస్తున్నారట

## రాత్రిపూట యాడ్లపై జరాభద్రం

హైదరాబాద్, మార్చి 18, అమాయక ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు రకరకాల పన్నాగాలు పన్నుతున్నారు. టెక్నాలజీ పెరిగిన కొద్దీ అప్‌గ్రేడ్ అవుతూ.. సరికొత్త పద్ధతుల్లో మోసాలు చేస్తున్నారు. ఇక పెళ్లి కాని యువకులు, మహిళల బలహీనత ఉన్న వారే టార్గెట్‌గా ప్రస్తుతం సైబర్ కేటుగేళ్లు కొత్త కొత్త మార్గాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. మహిళల పేరుతో వల వేసి.. దొరికిన కాడికి దోచుకుంటున్నారు. ఒంటరిగా ఉండే యువకులే లక్ష్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)సాయంతో మహిళలు మాట్లాడుతున్నట్లుగా వీడియోలు విడుదల చేసి.. పురుషులను బుట్టలో పడేసి డబ్బులు దండుకుంటున్నారు. ఇలాంటి మోసాల పట్ల హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ అప్రమత్తం చేశారు.ఈ నేపథ్యంలోనే గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న యాడ్ మోసాలపై సజ్జనార్ క్లారిటీ ఇచ్చారు. యాప్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవాలని ఊరించి.. అకౌంట్లు ఖాళీ చేస్తారని హెచ్చరించారు. ఈ సందర్భంగా సజ్జనార్ ఎక్స్ వేదికగా ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ‘ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం.. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు.” అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదు.. నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు.యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు పన్నుతున్న హనీట్రాప్ ఇది. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదు. అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు. మాయమాటలకు బుట్టలో పడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లే. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయిఇక రాత్రిపూట సరదాగా మాట్లాడుదమని వీడియో కాల్ చేస్తే.. అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారు. ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ సెక్స్‌టార్షన్ కు దిగుతారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయం. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కారు.. ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలి. క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండండి. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువు పోతుందేమో అని భయపడకండి. వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి లేదా ష్ట్రబిబిజూ://ఇ-ఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి. బీ అలర్ట్’ అని సజ్జనార్ ట్వీట్ చేశారు

# పాల్వంచ మండల పరిధిలోని తోగ్గూడెంలో అక్రమ మైనింగ్ వ్యవహారంపై విచారణ జరపాలి

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు.




భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండలంలోని తోగ్గూడెం గ్రామంలో జరిగిన అక్రమ మైనింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ రోజు పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో బీజేపీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాల్వంచ మండలంలోని తోగ్గూడెం గ్రామంలో అనేక సంవత్సరాలుగా సుమారు 10 క్వారీలు మరియు 7 నుండి 8 క్రషింగ్ మిల్లులు నడుస్తున్నాయని తెలిపారు. ఈ క్వారీలు అమాయక గిరిజనులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం నుండి అనుమతులు పొంది కొందరు దళారులు వందల కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ మైనింగ్ అంశంపై భారతీయ జనతా పార్టీ గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు చేస్తూ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో గనుల శాఖ నిర్వహించిన ఇూ సర్వేలో తోగ్గూడెం ప్రాంతంలో సుమారు 50 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా అక్రమ తవ్వకాలు జరిగినట్లు అధికార రికార్డులు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. మైన్స్ అండ్ జియాలజీ శాఖ విడుదల చేసిన అధికారిక వివరాల ప్రకారం తోగ్గూడెం ప్రాంతంలోని పలువురు క్వారీ లీజ్ హోల్డర్లపై ప్రభుత్వం సుమారు రూ.300 కోట్లకు పైగా డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే ఈ భారీ జరిమానాలను చెల్లించకుండా కొన్ని క్వారీలు రోజువారీగా అక్రమంగా తవ్వకాలు కొనసాగిస్తూ క్రషింగ్ మిల్లులు నడుపుతున్నాయని ఆయన విమర్శించారు. సంవత్సరాలుగా అక్రమంగా ఖనిజాన్ని తవ్వడంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయ నష్టం జరుగుతోందని తెలిపారు. అక్రమంగా తవ్విన ఖనిజాలపై సెయినియరేజ్ ఫీజు మరియు భారీ పెనాల్టీలు విధించినప్పటికీ కొందరు క్వారీ యజమానులు ఇప్పటికీ ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించకపోవడం ఆశ్చకరమని అన్నారు. ఈ వ్యవహారం వెనుక ఎవరెవరి ప్రమేయం ఉందో ప్రభుత్వం తేల్చాలని డిమాండ్ చేశారు. తోగ్గూడెం ప్రాంతంలో అక్రమ మైనింగ్ కారణంగా ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల నష్టం మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ మరియు మైన్స్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే ఈ వ్యవహారంపై ప్రత్యేక విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వెంటనే వసూలు చేయాలని, ఇన్ని సంవత్సరాలుగా కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అక్రమంగా నడుస్తున్న క్వారీలు మరియు క్రషింగ్ మిల్లుల అనుమతులను రద్దు చేసి ప్రజల అవసరాల నిమిత్తం ఆ ప్రాంత గిరిజనులకే కొత్త అనుమతులు ఇచ్చి మైనింగ్ నిబంధనల ప్రకారం కంకర సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ రూ.300 కోట్ల విలువైన అక్రమ మైనింగ్ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. దీనివల్ల ఈ వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఎంతవరకు ఉందో ప్రజలకు అర్థమవుతోందని అన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే భారతీయ జనతా పార్టీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. అలాగే ఈ కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) మరియు ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేయడమే కాకుండా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (ఖఎఒ) కూడా దాఖలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నోముల రమేష్, గోడుగు శ్రీధర్ యాదవ్, శీలం విద్యాసాగర్ (కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు), కాల్వ ప్రసాద్, శ్రీనివాస్, మాదారపు లక్ష్మణ్, లింగగిరి వెంకట్రామయ్య ,భూక్య మోహన్, భూక్య ఆశ, కోటేశ్వరావు, పవన్, కొత్తపల్లి విజయ్, బానోత్ బాలాజీ లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

## మాడిపోయిన చిక్కీలు ఇచ్చారని విద్యార్థుల ఫిర్యాదు.

మైలవరం విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా స్వీకరించారు. వంట గది, పరిసరాల పరిశుభ్రత, భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ఇక్కడ ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని విద్యార్థిని, విద్యార్థులను ఆరా తీశారు. ఆహార పదార్థాల రుచిపై పిల్లలను వాకబు చేశారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా..? ఏమైనా లోపాలు ఉన్నాయా..? అంటూ పిల్లలను ప్రశ్నించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం బాగానే ఉందన్నారు. కానీ మాడిపోయిన చిక్కీలు ఇచ్చారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారికి విద్యార్థులు ఫిర్యాదు చేశారు. చిక్కీలను ఎమ్మెల్యే గారు తిని పరిశీలించారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారు విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయాన్ని బట్టి తను గొల్లపూడిలో ఆకస్మిక తనిఖీల్లో ఉండగా, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గారు మైలవరంలో ఇటీవల ఆరోపణలు వచ్చిన ఎంపీపీ స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి లోటు లేకుండా మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఎస్.ఎం.సిలు, ఉపాధ్యాయులు భోజన పథకాన్ని ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎటువంటి లోపాలు వున్నా, నిబంధనలు ఉల్లఘించినా తక్షణమే ఆయా వంట ఏజెన్సీలను తొలగిస్తామని అన్నారు. నిబంధనల ప్రకారం అధికారులపై కూడా చర్యలు తప్పవన్నారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ గారు చిన్నారుల చదువులు, వారికి అందించే పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని పేర్కొన్నారు. విద్యార్థులకు భోజనం అందించే క్రమంలో రుచితో పాటు శుచిగా భోజనం వడ్డించాలని అన్నారు. ఆహారాన్ని తయారు చేసే నిత్యావసర వస్తువులు కూడా సురక్షిత ప్రదేశంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిల్వ చేయాలని ఆదేశించారు. పాఠశాలలలోని బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారం అక్కడే బియ్యం నిల్వలు ఉన్నప్పటికీ రిజిస్టర్ లో చివరగా వచ్చిన నిల్వలు నమోదు చేయాలేదని గుర్తించారు. ఇకపై అంతా సవ్యంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అప్ డేట్ సమాచారం ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం సహించేది లేదన్నారు.

# అనుమానాస్పద రీతిలో తండ్రి, కుమార్తె సజీవ దహనం



హన్మకొండ హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ రాజీవ్ గృహకల్పలో బుధవారం వేకువజామున నాలుగు గంటల సమయంలో అనుమానాస్పద రీతిలో తండ్రి, కుమార్తె సజీవ దహనం అయ్యారు. మృతులు తండ్రి రాజశేఖర్ (54), కుమార్తె రాజశ్రీ (24)గా గుర్తించారు. కుటుంబ కలహాల కారణంగా అల్లుడు ప్రవీణ్ వారిద్దరినీ చంపినట్లు సమాచారం. సమాచారం అందుకున్న మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ అక్కడికి చేరుకుని పరిశీలించారు. వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. ప్రవీణ్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ప్రభుత్వం మాట నమ్మి పంట మార్పిడి కింద 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు.

పంట మార్కెట్‌కు వచ్చి 15 రోజులవుతున్నా.. ఇంకా కొనుగోలు కేంద్రాలు తెరవని రాష్ట్ర ప్రభుత్వం

.రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను దళారులకు రూ. 1600-1700 కే అమ్ముకుంటున్న రైతులు.

బడ్జెట్లో ఊదరగొట్టిన పంటల బీమా ఊసే లేదు.

రెండేళ్లుగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ జాడే లేదు

.వర్షాల నష్టంపై అన్ని జిల్లాల నుంచి నివేదికలు తెప్పించుకుని వెంటనే ఎన్యూమరేషన్ చేయాలి.

నష్టపోయిన రైతులకు తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలి

.వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మొక్కజొన్నను మద్దతు ధరకు కొనాలని బీఆర్ఎస్ డిమాండ్



.రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోంది. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణం. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోంది. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా? ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలి. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు



మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. బడ్జెట్లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలి. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలి. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పక్షాన వ్యవసాయ శాఖ మంత్రిని డిమాండ్ చేస్తున్నాం.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకున్న మార్షల్స్



హైదరాబాద్ మొక్కజొన్న రైతులను ఆదుకొని మద్దతు ధర ఇవ్వడం తో పాటు 500 బోనస్ ఇచ్చి కొనుగోలు కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపి అసెంబ్లీకి వస్తున్న బిఆర్ ఎస్ సభ్యులను ఎంట్రీ పాయింట్స్ వద్ద మార్షల్స్, పోలీసులు అడ్డుకున్నారు.

ఘటనలో మాజీ మంత్రి హరీష్ రావు చేతికి గాయం అయింది. అయన చేతిలో ఉన్న మక్కజొన్న పొత్తులను లాక్కున్నారు. మార్షల్స్ తీరుపై హరీష్ రావు, మిగతా ఎమ్మెల్యేలు మండిపడ్డారు. అసెంబ్లి లోపలికి వెళ్ళే ద్వారం వద్ద ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. పోలీసులు, ప్రభుత్వ వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేసి సభలోకి వెళ్లారు.

# గన్ పార్క్ దగ్గర బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నిరసన

హైదరాబాద్ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గన్ పార్క్ వద్ద బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు నిరసన తెలియచేసారు. మొక్కజొన్న కంకులు లతో గన్ పార్కు వద్ద మొక్కజొన్న రైతులమద్దతుగా నిరసన వ్యక్తం చేసారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి. మద్దతు ధర చెల్లించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నినాదాలు చేసారు. మక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని ,బోనస్ 500 ఇవ్వాలని నినాదాలు చేసారు.

# యూపీఐ ద్వారా రూ.14 లక్షల 77 వేల లంచం ఏసీబీ వలలో సూపరింటెండెంట్




కరీంనగర్ పెద్ద మొత్తంలో లంచాలు తీసుకుంటున్న కరీంనగర్ జాయింట్ డైరెక్టర్ వర్క్స్ అకౌంట్స్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఈగల మధుసూధన్ ఏసీబీకి దొరికిపోయాడు. సంవత్సర కాలంలో రూ.14,77,003 లంచాలుగా యూపిఐ ద్వారా తీసుకున్నట్లు ఏసీబీ గుర్తించారు. భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్లోని ఒక బినామీ ఖాతాను ఉపయోగించి ఈ లంచాలు తీసుకున్నట్లు నిర్ధారించారు.

# భక్తుల లగేజీ భద్రతకు టీటీడీ భరోసా

### తిరుమలలో విస్తృతంగా అందుబాటులో లగేజీ డిపాజిట్ డెలివరీ కేంద్రాలు80 కౌంటర్లు ? 394 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో నిరంతర సేవలు

తిరుమల, 2026 మార్చి 18 శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ విస్తృత స్థాయిలో లగేజీ డిపాజిట్ మరియు డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తోంది. భక్తులు దర్శనం, సేవలు, కాలినడక యాత్ర సమయంలో తమతో తీసుకువచ్చే లగేజీ, బ్యాగులు, సెల్ ఫోన్లను భద్రంగా ఉంచుకునేందుకు తిరుమలలో మరియు కాలినడక మార్గాల్లో కలిపి మొత్తం 80 కౌంటర్లు ఏర్పాటు చేసి 394 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో నిరంతరంగా సేవలందిస్తున్నారు. కాలినడక భక్తులకు ప్రత్యేక డిపాజిట్ సౌకర్యంఅలిపిరి మరియు శ్రీవారి మెట్టు కాలినడక మార్గాల ద్వారా తిరుమలకు చేరుకునే భక్తుల కోసం ప్రత్యేక డిపాజిట్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

అలిపిరి కాలినడక మార్గం లగేజీ కేంద్రం వివరాలు

- 7 కౌంటర్లు.- 46 మంది సిబ్బంది (ప్రతి షిఫ్ట్‌లో 15 మంది).- 10,194 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం.

శ్రీవారి మెట్టు లగేజీ కేంద్ర వివరాలు

- 2 కౌంటర్లు.- 10 మంది సిబ్బంది (ప్రతి షిఫ్ట్‌లో 5 మంది).- 3,025 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం.

ఈ కేంద్రాల్లో లగేజీ డిపాజిట్ చేసిన భక్తులు తిరుమలలోని డెలివరీ కేంద్రాల్లో సులభంగా తిరిగి పొందే సౌకర్యాన్ని టీటీడీ కల్పించింది. తిరుమలలో ప్రధాన డిపాజిట్ కేంద్రాలుతిరుమలలోని వివిధ ప్రాంతాల్లో భక్తుల కోసం లగేజీ మరియు సెల్ ఫోన్ డిపాజిట్ సౌకర్యం అందుబాటులో ఉంది.

- ఫ్రీ హాల్ ? 10 కౌంటర్లు, 36 సిబ్బంది (17,291 సెల్ ఫోన్లు, 7,793 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).- వైకుంఠం క్యూకాంప్లెక్స్? 2 కౌంటర్లు, 6 సిబ్బంది (4,270 సెల్ ఫోన్లు).- నారాయణగిరి షెడ్ ? 8 కౌంటర్లు, 30 సిబ్బంది (11,941 సెల్ ఫోన్లు, 6,749 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).- డీడీ హాల్ ? 3 కౌంటర్లు, 20 సిబ్బంది (2,526 సెల్ ఫోన్లు, 324 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).- రూ.300 హాల్ ? 5 కౌంటర్లు, 27 సిబ్బంది (6,338 సెల్ ఫోన్లు, 1,600 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).- వైకుంఠం క్యూకాంప్లెక్స్ అప్ స్కానింగ్ (కంపార్ట్‌మెంట్-03) ? 2 కౌంటర్లు, 15 సిబ్బంది. కల్యాణకట్ట సమీపంలో ప్రత్యేక డిపాజిట్ ? డెలివరీ కేంద్రాలుతలనీలాలు సమర్పించే భక్తుల సౌకర్యార్థం కల్యాణకట్ట సమీపంలో కూడా ప్రత్యేక కేంద్రాలను టీటీడీ ఏర్పాటు చేయడం జరిగింది. ఐఐఅ 1, 2, 3 ? 3 కౌంటర్లు, 18 సిబ్బంది (షిఫ్ట్-06) (688 సెల్ ఫోన్లు, 820 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం). సుపథం కౌంటర్ ? 1 కౌంటర్, 6 సిబ్బంది (షిఫ్ట్-02) (1,286 సెల్ ఫోన్లు, 245 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం). సీనియర్ సిటిజన్ / దివ్యాంగులు (ఖఊఅ) ? 1 కౌంటర్, 2 సిబ్బంది (265 సెల్ ఫోన్లు, 75 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం)వాక్యూసి-1 మెయిన్ గేట్ (శ్రీవాణి ట్రస్ట్) ? 1 కౌంటర్, 6 సిబ్బంది (షిఫ్ట్-02)తిరుమలలో లగేజీ డెలివరీ కేంద్రాలుడిపాజిట్ చేసిన లగేజీని తిరిగి పొందేందుకు కింది డెలివరీ కేంద్రాలు పనిచేస్తున్నాయి:అలిపిరి ఫుట్‌పాత్ డెలివరీ (జీఎన్సీ వద్ద) ? 5 కౌంటర్లు, 53 సిబ్బంది (ప్రతి షిఫ్ట్‌లో 18 మంది), 9,345 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం. శ్రీవారి మెట్టు డెలివరీ (టీబీసీ వద్ద) ? 2 కౌంటర్లు, 24 సిబ్బంది (ప్రతి షిఫ్ట్‌లో 8 మంది), 2,482 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం. ఖంఅ-4 కౌంటర్లుకౌంటర్లు 1?4: 16 కౌంటర్లు, 48 సిబ్బంది (20,477 సెల్ ఫోన్లు, 7,899 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం). కౌంటర్ 07: 4 కౌంటర్లు, 16 సిబ్బంది. కౌంటర్ 08: 4 కౌంటర్లు, 16 సిబ్బంది. కౌంటర్ 05: 4 కౌంటర్లు, 15 సిబ్బంది.

లగేజీ డిపాజిట్ - డెలివరీ ప్రక్రియటీటీడీ లగేజీ డిపాజిట్ కేంద్రాల్లో భక్తులు తమ లగేజీని డిపాజిట్ చేసే సమయంలో సిబ్బంది ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా క్యూఆర్ కోడ్ జెనరేటర్ చేసి బ్యాగుపై కోడ్ స్కిక్కర్ వేస్తారు. ఆ తర్వాత లగేజీకి సంబంధించిన సమాచారంతో ఒక స్లిప్ జెనరేట్ చేసి భక్తులకు అందిస్తారు. డిపాజిట్ డెలివరీ సమయంలో డెలివరీ కేంద్రంలో ఆ స్లిప్ సిబ్బందికి చూపితే ఆ నెంబర్ ఆధారంగా లగేజీని సులభంగా గుర్తించి ఒక నిమిషంలోపు లగేజీని భక్తులకు అందిస్తారు.

పండుగలు, ప్రత్యేక దినాల్లో భారీ వినియోగం టీటీడీ కల్పించిన ఈ సేవలను భక్తులు పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. 2026 జనవరి నెలలో అత్యధికంగా 10,44,268 డిపాజిట్లు నమోదయ్యాయి. 2026 జనవరి 25రథసప్తమి రోజున అత్యధికంగా 1,34,749 డిపాజిట్లు నమోదయ్యాయి. వైకుంఠ ఏకాదశి, గరుడసేవ, రథసప్తమి వంటి ఉత్సవాల సమయంలో భారీగా వినియోగం నమోదవుతోంది. భక్తులకు టీటీడీ విజ్ఞప్తితిరుమలకు విచ్చేసే భక్తులు తమ వద్ద ఉన్న లగేజీ, బ్యాగులు, సెల్ ఫోన్లను అధికారిక డిపాజిట్ కేంద్రాల్లో భద్రపరచి, టోకెన్ ఆధారంగా తిరిగి పొందాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. టీటీడీ కల్పిస్తున్న ఈ సేవల ద్వారా భక్తులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం పొందుతున్నారు.

# కరీంనగర్ లో ఎస్సై భార్య ఆత్మహత్య

కరీంనగర్ టూ టౌన్ లో ఎస్సైగా పని చేస్తున్న చంద్ర శేఖర్ భార్య ఆత్మహత్యకు పాల్పడ్డారు. గన్నేరుపప్పు దంచుకుని తిన్న ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మరణించారు. సంఘటనా వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్న చంద్ర శేఖర్ భార్య దివ్య మంగళవారం ఇంట్లో గన్నేరు పప్పు దంచి తిన్నడంతో ఆరోగ్యం విషమించింది. విషపూరితమైన గన్నేరు పప్పు తినడంతో తీవ్ర అస్వస్థకు గురైన దివ్యను కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స అందించి హైదరాబాద్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా మరణించారు. దివ్య ఆత్మహత్యకు గల కారణాలు తెలియరావల్సి ఉంది. చంద్రశేఖర్, దివ్య దంపతులకు ఇద్దరు అబ్బాయిలు సంతానం కాగా వీరు ఏడేళ్ల వయసు వరకు ఉంటుంది. చిరు ప్రాయంలోనే తల్లిని కోల్పోయిన ఆ బిడ్డలను చూసి స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు జయంతి

తిరుపతి నారావారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు 74వ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో అయన భార్య ఇందిరమ్మ, నారా రోహిత్, నారా గిరీష్ తదితరులు పాల్గోన్నారు . స్మృతి వనానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నారా రోహిత్ మాట్లాడుతూ సమయం వచ్చినప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తా. ప్రజలు మా తండ్రి జ్ఞాపకాలను మాతో పంచుకుంటున్నారు, చాలా సంతోషంగా ఉందని అన్నారు.

రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాం, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు ఇంతటి ఆదరాభిమానాలు చూపుతున్న అభిమానులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలని అన్నారు.

## బిజెపి కార్యకర్తలపై దాడి చేస్తే ఖబడ్దార్

నల్గొండ రాష్ట్రంలో అధికార పార్టీ నేతల ఆగడాలు మితిమీరిపోయాయి. చండూరు లో బీజేపీ నేతల్ని చంపడానికి ప్రయత్నించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యర్థిగా ఉన్నందుకే మా కార్యకర్తపై దాడికి తెగబడ్డారు. ఖాకీలు కూడా కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో పనిచేస్తున్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. బిజెపి కార్యకర్తలపై దాడి చేస్తే ఖబడ్దార్. లిక్కర్,డ్రగ్స్,భూ దందాలు మొత్తం కాంగ్రెస్ నేతలే నడిపిస్తున్నారని అయన ఆరోపించారు.

## ఇరాన్ తీర ప్రాంతంలోని క్షిపణి స్థావరాలపై అమెరికా దాడులు

న్యూఢిల్లీఇరాన్ పై ఇజ్రాయెల్,అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్పై యుద్ధంలో అమెరికా,ఇజ్రాయెల్ రూటు మార్చాయి. ఇరాన్ అధ్యక్ష కార్యాలయం, క్షిపణి కేంద్రాలు, ఇరాన్ ముఖ్య నేతలే లక్ష్యంగా దాడులు జరు తున్నాయి. బీ-2 బాంబర్లతో అమెరికా ఇరాన్పై విరుచుకుపడుతోంది. మరోవైపు, హర్మూజ్ జలసంధిలో కార్యకలాపాలు కొనసాగేలా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ క్షిపణి స్థావరాలపై అమెరికా అత్యంత శక్తివంతమైన బాంబులతో దాడి చేసింది. అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకారం.. ఇరాన్ తీర ప్రాంతంలోని క్షిపణి స్థావరాలపై సుమారు 2,268 కిలోల పేలుడు బాంబులను ప్రయోగించింది.

## ఇద్దరు వైసిపి నాయకుల అరెస్ట్

తిరుపతి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిఏ మునితుకారాం, పెద్దిరెడ్డి ప్రధాన అనుచరుడు వి.మాధవరెడ్డి పి సిఐడి పోలీసులు అరెస్ట్ చేసారు. చంద్రగిరి మండలం పనపాకం టోల్ ప్లాజా వద్ద మధ్యాహ్నం 12 గంటలకు అరెస్ట్ అయ్యారు. ఇతర నాయకులతో కలిసి కాఫీ తాగేందుకు వచ్చిన ఇరువురిని సిఐడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తిరుపతి సిఐడి డి.ఎస్.పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఇరువురిని అరెస్టు చేసారు. ఇరువురిని అరెస్టు చేసి తిరుపతి సిఐడి కార్యాలయానికి తరలించారు. మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఫైల్ దగ్ధం కేసులో మునితుకారాం, మాదవరెడ్డి నిందితులుగా వున్నారు.

## అసోంలో కాంగ్రెస్ కు షాక్

గువహాటి అసెంబ్లీ ఎన్నికల ముందు అసోంలో కాంగ్రెస్?కు షాక్ తగిలింది. సిట్టింగ్ కాంగ్రెస్ ఎంపీ ప్రద్యుత్ బర్దలోయ్ బీజేపీలో చేరిపోయారు. అసోం సీఎం హిమంత్ సమక్షంలో బీజేపీలో చేరారు. మంగళవారం కాంగ్రెస్ పారీకి రాజీనామా చేసిన ప్రద్యుత్ బర్దలోయ్, నాగావ్ లోక్?సభ సభ్యుడిగా ఉన్నారు.

# ఉగాది పురస్కారాలు పోస్టర్ ఆవిష్కరించిన మేయర్ కోలాగాని శ్రీనివాస్

కరీంనగర్: తెలంగాణ చేనేత ఐక్యవేదిక, పద్మశాలి వ్యాపార నెట్ వర్క సంయుక్తంగా నిర్వహిస్తున్న హ్యాండ్లూమ్ ఎక్స్పో 2026,పద్మశాలి ఉగాది పురస్కారాలు పోస్టర్ ను కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ కోలగాని శ్రీనివాస్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీర మోహన్ మాట్లాడుతూ ఈనెల 21, 22 తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్ హ్యాండ్లూమ్ ఎక్స్పో 2026 పద్మశాలి ఉగాది పురస్కారాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పద్మశాలి ప్రముఖులు, ప్రజాప్రతినిధులకు, కళాకారులకు, వ్యాపార సామాజిక రంగాలకు చెందిన ప్రతిభావంతులకు తెలుగు సంవత్సరాది ఉగాది పురస్కారాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ హ్యాండ్లూమ్ ఎక్స్పోలో చేనేత వస్త్ర ప్రదర్శనతో పాటు విభిన్న రకాల ప్రదర్శనలు, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ఆటపాటలు నిర్వహించబడతాయని అన్నారు. అలాగే వివిధ వ్యాపారులు తమ తమ ఉత్పత్తులను ఇందులో ప్రదర్శన చేసుకొని విక్రయాలు చేసుకోవడానికి ఈ ప్రాంగణంలో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ చేనేత ఉత్పత్తుల ప్రదర్శన కోసం స్టాల్స్ ఏర్పాటు చేసుకొనుటకు కమిటీ వారిని సంప్రదించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మేయర్ తో పాటు నూతనంగా ఎన్నికైన పద్మశాలి కార్పొరేటర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్, కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవితా చంద్రశేఖర్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, మాసం గణేష్, బండ రమణా, సోమిడి వేణు, కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం కోశాధికారి గజవెల్లి కనకయ్య, పోపా ఉపాధ్యక్షులు పిస్క లక్ష్మీనారాయణ, గాజుల భగవాన్,భీమనాథని శారద, సిరిసిల్ల సురేష్, ఆడపు మునిధర్, కొక్కుల గోవర్ధన్ మంచాల మోహన్, పద్మశాలి కుల నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మీ సంక్షేమానికి మరింత అండగా నిలుస్తుంది"

## దివ్యాంగుల సంక్షేమానికి "దివ్యాంగ శక్తి" పథకం

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్




దెందులూరు పెదవేగి మండలం దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయం వద్ద దివ్యాంగశక్తి పథకాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించారు.. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తూ ఏర్పాటు చేసిన తొలి బస్సు కు జెండా ఊపి ప్రారంభించారు..శనివారం నుంచి దివ్యాంగుల కొరకు దెందులూరు లో ప్రత్యేక నియోజకవర్గస్థాయి సదరం శిబిరం నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సుపరిపాలన అందిస్తుందని, వాటిలో భాగంగానే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ఈరోజు దివ్యాంగ శక్తి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని దీనిద్వారా దివ్యాంగుల సంక్షేమానికి , వారిలో ఆత్మ స్థైర్యాన్ని మరింత పెంపొందించడానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో దోహద పడిందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు..పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం ఉదయం దివ్యాంగ శక్తి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు దివ్యాంగుల కోసం ఉచిత ప్రయాణాన్ని ఏర్పాటు చేస్తూ కేటాయించిన తొలి బస్సు కు జెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులతో మాట్లాడుతూ వారితో మమేకమైన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వ్యక్తికి ఏదైనా లోపం ఉన్నప్పుడు అందుకు రెట్టింపు నైపుణ్యాన్ని భగవంతుడు ప్రసాదిస్తాడని, తమలో దాగివున్న అటువంటి నైపుణ్యాన్ని గుర్తించి దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగుల సామాజిక ఆర్థిక సమగ్ర అభివృద్ధి సంక్షేమలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలియజేశారు. ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రారంభించిన దివ్యాంగ శక్తి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది దివ్యాంగులు ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నారని, వారితోపాటు వారి సహాయకులకు సైతం పరసి మొత్తం రాష్ట్రంలో 12.76 లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర ఉందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా రూ.207 కోట్ల రూపాయలతో భారీ సబ్సిడీని అందించడం జరుగుతుందని, ప్రభుత్వ ఏపీఎస్ఆర్టీసీకి చెందిన సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఈరోజు నుంచి దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని, బస్సు ఎక్కిన తరువాత తమ గుర్తింపు కార్డును చూపి జీరో టికెట్ను పొందవచ్చని తెలిపారు.

# మార్చి 24న పేద ప్రజల ఇళ్ల స్థలాల కై ధర్నాలు జయప్రదం చేయండి

### రాష్ట్ర సమితి ముద్రించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరణ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు



నరసరావుపేట, నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మార్చి 24వ తేదీన పేద ప్రజల ఇళ్ల స్థలాలపై ధర్నాలు చేయాలనీ పిలుపునిస్తూ, రాష్ట్ర సమితి ముద్రించిన వాల్ పోస్టర్లను సిపిఐ పార్టీ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం సిపిఐ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, మార్చి 24వ తేదీన స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద పేద ప్రజలకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని గ్రామీణ ప్రాంతాల 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల 2 సెంట్లు ఎన్డీఏ ప్రభుత్వం వాగ్దానం చేశారు అని అన్నారు. గతంలో సిపిఐ ఆధ్వర్యంలో సచివాలయాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా అనేక అర్జీలు సమర్పించి ఉన్నాము అని రాంబాబు అన్నారు. తక్షణమే అర్జీని పరిశీలించి ఇళ్ల స్థలాలు పట్టాలు మంజూరు చేయాలని, అదేవిధంగా టిట్టుకో ఇళ్ళని లబ్ధిదారులకి అందించాలని, అద్దె కొంటున్న అద్దెదారులకి రెంట్ పే చేయాలని సిపిఐ గా డిమాండ్ చేస్తూ 24వ తేదీన సిపిఐ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహిస్తామని జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు తో పాటు సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వెంకట్, పట్టణ కార్యదర్శి చిన్న జాను సైదా, సిపిఐ నాయకులు కోయా శ్రీనివాసరావు, జమ్మలమూడి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఈటిపాకం గ్రామం వద్ద గుర్తు తెలియని యువకుడు మృతి



తిరుపతి సత్యవేడు మండలం పెద్దఈటిపాకం గ్రామానికి సమీపంలో ద్విచక్ర వాహనంతో పాటు యువకుడు ఒకరు మృతి చెందారు. బుధవారం కొందరు గ్రామస్తులు దీన్ని గుర్తించారు. మృతి చెందిన యువకుడు వయసు దాదాపు 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉంటుందని చెప్తున్నారు. పెద్దఈటిపాకం వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కనే ఉన్న చింత చెట్టుకు ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో వాహనంతో పాటు యువకుడు అక్కడే ఉన్న గుంతలో కింద పడి మృతి చెందినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితమే ఈ ప్రమాద సంఘటన జరిగినట్టు గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# గుజరాత్ అసెంబ్లీకి బాంబు బెదిరింపు.. పరుగులు తీసిన ఎమ్మెల్యేలు

బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. దుండగులు భవనాన్ని పేల్చివేస్తామని బెదిరించడంతో ప్రజాప్రతినిధులను బయటికి పంపించి, బాంబ్-డాగ్ స్క్వాడ్‌లతో గాలింపు చేపట్టారు. ఫిబ్రవరి 16న ప్రారంభమైన ఈ సమావేశాలు మార్చి 25 వరకు కొనసాగనున్నాయి.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిక్నూరు మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని బుధవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణం, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు , పరీక్షలకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం, తదితర వాటి పై ఆరా తీశారు.

ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 31 వరకు బ్యాంక్ లింకేజ్, రికవరీలు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** జిల్లాలో బ్యాంక్ లింకేజ్ రికవరీలపై సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఛాంబర్లో నిర్వహించారు.

ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ మధుమోహన్, పీడీ మెప్మా, డీఆర్డీఓ సురేందర్, అదనపు డీఆర్డీఓ శ్రీమతి విజయలక్ష్మి (సెర్ప్), జెడ్ఎం స్త్రీనిధి తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో బ్యాంక్ లింకేజ్ పురోగతి, రుణాల మంజూరు, రికవరీల స్థితిగతులపై సమగ్రంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ, ఈ నెల మార్చి 31వ తేదీ నాటికి నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, పెండింగ్‌లో ఉన్న రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పని చేసి, జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేయాలని తెలిపారు.

సంబంధిత అధికారులు లక్ష్య సాధనకు కట్టుబడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో ఎతీఎశీ సురేందర్ , పిడి మెప్మ , అదనపు ఐ=ఐూ విజయలక్ష్మి, ఒవతీట, జీడియం స్త్రీ నిధి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు మంత్రి జూపల్లి ఉగాది శుభాకాంక్షలు



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది మన వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు.

వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని ఆకాంక్షించారు.

# నార్నూర్ లో గిరిజన మ్యూజియం ప్రారంభం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** నార్నూర్ గిరిజన మ్యూజియాన్ని సందర్శించి గిరిజన వారసత్వాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం నార్నూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఐటిడిఎ పిఓ యువరాజ్ మర్మాట్ తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీతి అయోగ్ నుండి అందిన డెల్టా ర్యాంకింగ్ గ్రాంట్ ద్వారా సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో గిరిజన మ్యూజియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడం జరిగిందని, ఈ మ్యూజియంలో భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన గిరిజన తెగల సంస్కృతిని ప్రతిబింబించే బొమ్మలు, పెయింటింగ్స్, ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల అరుదైన కళాఖండాలను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. సందర్శకులకు గిరిజన సంస్కృతిపై అవగాహన కల్పించేందుకు ప్రతి వస్తువు వద్ద సమాచార బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మ్యూజియం నిర్వహణ బాధ్యతలను స్థానిక మహిళా సంఘాలకు అప్పగించామని, ప్రవేశ రుసుముగా కేవలం 5 రూపాయలు మాత్రమే నిర్ణయించినట్లు వెల్లడించారు. సమీపంలోని లైబ్రరీ, ఎంఆర్ఓ, ఎంపిడిఓ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, ముఖ్యంగా యువత, విద్యార్థులు ఈ మ్యూజియాన్ని సందర్శించి గిరిజన వారసత్వాన్ని తెలుసుకోవాలని ఆయన కోరారు. అనంతరం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 9-14 సంవత్సరాల వయసుల బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఐటిడిఎ పీఓ, కలెక్టర్ లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీవో గంగా సింగ్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఈఈ తనాజీ, సర్పంచ్ కావేరి,వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ప్రస్తుత సమాజంలో మహిళలదే కీలకపాత్ర: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో మహిళల పాత్రను కొనియాడుతూ, వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అబలలు కాదని, సబలలుగా అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. విద్య ద్వారా మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ప్రతి మహిళ తన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.



ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలను అధిరోహించడం గర్వకారణమని పేర్కొన్న కలెక్టర్, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభివృద్ధికి పురుషుల సహకారం కూడా అవసరమని, సమాన అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

మహిళలు ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో పాటు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, విజయవంతమైన మహిళలు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.



జిల్లా యంత్రాంగం తరపున మహిళా ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని, పని ప్రదేశాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్న విద్యార్థులు, ఉద్యోగులు తమ విజయగాథలను ఈ సందర్భంగా పంచుకున్నారు.

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులను కలెక్టర్ ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఖజానా శాఖ అధికారి సరోజ, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## సమిష్టి బాధ్యతతోనే గంజాయి నిర్మూలన: ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని గ్రామాలను, వార్డులను గంజాయి రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని సెంట్రల్ (టీఎన్జీవోస్) గార్డెన్లో మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రత, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కార్యక్రమంలో భాగంగా పోలీస్, రవాణా, వైద్య, ఇతర శాఖల అధికారులు మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలన, రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు 'మూడవ కన్ను'లా పనిచేస్తాయని, ప్రతి ఒక్కరూ వీటి ఏర్పాటుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని గ్రామాలను, వార్డులను గంజాయి రహితంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గంజాయి సాగు చేసే రైతులపై కఠిన చర్యలు ఉంటాయని, ఇప్పటికే కొంతమంది రైతుల వివరాలను అగ్రికల్చర్ కమిషనర్‌కు పంపి వారి రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలను నిలిపివేసినట్లు వెల్లడించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు, అక్రమ మద్యం విక్రయాల పై తీర్మానం చేయాలని కోరారు. ప్రతి గురువారం 'ఆరోగ్య పాఠశాల'లో భాగంగా విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ డే నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. 'అరైవ్ అలైవ్' నినాదంతో రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. గంజాయి సాగు, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చడంలో భాగంగా పోలీస్ శాఖలో ప్రత్యేకంగా 'ఈగల్ ఫోర్స్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి సాగు చేస్తే 10 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత గంజాయికి అలవాటు పడితే వారి జీవితాలతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కోసం రిమ్స్, డవ్ సెంటర్లలో కౌన్సిలింగ్, డీ-అడిక్షన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, సర్పంచులు బాధితుల జాబితా ఇస్తే వారిని మార్చడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు భద్రత లో భాగంగా'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్పీ సూచించారు. మహిళా భద్రత కోసం జిల్లాలో చైల్డ్ మ్యారేజెస్ (బాల్య వివాహాలు) అరికట్టడానికి పోలీసు అక్క, షీ టీమ్స్ నిరంతరం కృషి చేస్తున్నాయని, గత మూడు నెలల్లో 25 బాల్య వివాహాలను అడ్డుకున్నామని తెలిపారు. కల్లులో అల్ప్రాజోలం వంటి రసాయనాలు కలపడం వల్ల ప్రాణాపాయం ఉంటుందని, అటువంటి వారిపై నిఘా ఉంచాలని కోరారు.

అనంతరం మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలనకు కృషి చేసి ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడదాం అని కార్యక్రమానికి హాజరైన వారందరితో కలిసి కలెక్టర్, ఎస్పీ ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ ఎస్పీ పి.సీతారాం, అదనపు ఎస్పీ పి.కృష్ణ మూర్తి, సిఐ పి.ప్రకాష్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీలు బి.సురేందర్ రావు, పి.మౌనిక, ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, విజేందర్, పొగాకు నియంత్రణ అధికారి శ్రీకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్, డౌవ్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టి ఎల్ ఐ ఎఫ్ పద్ధతి లో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ లో వెన్నెముక సమస్యలకు మెరుగన్న వైద్యం




**ఖమ్మం ప్రతినిధి మార్చి 18 (ప్రజాబలం)** ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన కందుల సూరమ్మ వయసు 55 సంవత్సరాలు అత్యంత తీవ్రమైన వెన్నపూస నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ కు వచ్చిందని వెంటనే ఎక్రేస్ తీసి ఎం ఆర్ ఐ స్కానింగ్ చెయ్యగా వెన్నుపూస ముందుకు జారి నరాలు బలహీనతగా మారాయని గుర్తించి ఆమెకు చాలా మెరుగైన పద్ధతి లో టి ఎల్ ఐ ఎఫ్ ( ట్రాన్స్ఫోర్మల్ లంబా ఇంటర్ బాడీ ఫీజనల్ సర్జరీ ) ని చేసి జారిన వెన్నపూసను యధావిధి స్థానానికి తీసుకొచ్చి ఫిక్స్ చేశామని అన్నారు . ఈ సర్జరీలో నరాలు డ్యామేజ్ అయే పరిస్థితులు ఏర్పడతాయి సమ్ టైం ఆ నరాల్లో ఉండే బలం తగ్గిపోతుందని అన్నారు . ఎక్కువ శాతం ఒంగి లేదా బరువు పనులు చేసే వారికి ఈ సమస్య వస్తుందని దీనివలన డే బై డే పనులు చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు . అత్యంత క్లిష్టమైన వెన్నెముక సమస్యల పరిష్కారంలో కూడా డాక్టర్ మదుకిరణ్ ఎంతో నమ్మకమైన వైద్యులు . గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం ( రివషన్ సర్జరీస్ ) , వెన్నెముకలో పలుచోట్ల ఎముకలను అతికించడం (మల్టీ – లెవెల్ ఫ్యూషన్స్) , తీవ్రమైన వెన్నెముక గాయాలు మరియు కణితుల (తుమర్స్ ) వంటి కేసులను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారు . ఆపరేషన్ కంటే ముందే కంప్యూటర్ సహాయంతో చేసే ప్లానింగ్, ఆపరేషన్ సమయంలో నరాలకు హాని జరగకుండా చూసి 'న్యూరో– మానిటరింగ్' వంటి పద్ధతుల ట్రీట్మెంట్ చేస్తారన్నారు .సంక్లిష్టమైన వెన్నెముక వైకల్యాల శస్త్రచికిత్స సవరణ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ కెర్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నారు . సింగపూర్లోని ఎన్ యూ ఎహె ఎస్ (చీఖనూ)తో సహా ప్రముఖ అంతర్జాతీయ సంస్థలలో శిక్షణ పొంది స్కోలియోసిస్ సవరణ , మోషన్ ప్రిజర్వింగ్ వెన్నెముక ప్రక్రియలు మరియు నొప్పిని, కోలుకునే సమయాన్ని మరియు శస్త్రచికిత్స ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే హై–ప్రిసిషన్ మినిమల్లీ ఇన్వాసివ్ టెక్నిక్స్లో చేసిన కృషికి విస్తృత గుర్తింపు పొందారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు బాలకృష్ణ నాగార్జున పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను చెక్ చేస్తున్న సి ఎస్, ఎంఈఓ బి అశోక్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి18(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల కేంద్రంలోపదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి చెక్ చేస్తున్న మర్పల్లి మండల విద్యాధికారి బి అశోక్, మరియు సి ఎస్ నీలకంఠం ,విద్యార్థులు అందరూ పరీక్ష కేంద్రానికి సకాలంలో హాజరు కావాలి చక్కగా ఎగ్జామ్ రాయాలి మన మండలానికి మంచి గ్రేడింగ్ తీసుకురావాలి పదవ తరగతిలో ఫస్ట్ ర్యాంక్ లో పాసై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి గౌరవం పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు విద్యార్థి ఎదుగుదల దశకు మొదటి మెట్టు పదవ తరగతి ఉత్తీర్ణత గ్రేడింగ్ అని మర్పల్లి మండల విద్యాధికారి బి అశోక్ తెలిపారు, పదవ తరగతి విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు పరీక్ష కేంద్రం వద్ద పోలీసు అధికారులు ఉపాధ్యాయులు ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## ఢిల్లీలో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతి



న్యూఢిల్లీ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఢిల్లీలోని పాలెంలో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. రామ్ చౌక్ మార్కెట్లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్ఫ్లోర్లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స్ షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్లోని టాప్ రెండు ఫ్లోర్లలో ఆ ఇంటి యజమానులు ఉంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమాల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉన్నారు. అనిల్, సచిన్తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది.పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్ను రాజేంద్ర కశ్యప్గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్లోని రెండో, మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ఫైర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక్ బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

## అన్న అనే పదానికి కళంకం..జగన్ మోహన్రెడ్డి వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు



అమరావతి మార్చ్ 18 : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అన్న , మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్రెడ్డి పై మరోమారు ఆరోపణలు చేశారు. మాజీ ఎంపీ వైఎస్ వివేకానందా రెడ్డి హత్య కేసు పై బుధవారం విశాఖ ఎయిర్పోర్టులో మీడియాతో మాట్లాడారు.అన్న అనే పదానికి వైఎస్ జగన్ కళంకం తీసుకొచ్చారని దుయ్యబట్టారు. అసలు ఇలాంటి అన్న ఉంటే శత్రువులు అవసరం లేదని అన్నారు. వివేకా హత్య ముమ్మాటికీ కడప ఎంపీ టికెట్ విషయంలోనే జరిగిందని పేర్కొన్నారు. ఎంపీ పదవికి అవినాష్ సరికాదని వివేకా స్వయంగా నాతో చెప్పుకున్నారని వెల్లడించారు. జగన్కు వివేకా ఎంత చెప్పినా కడప ఎంపీ టికెట్ అవినాష్రెడ్డికే ఇచ్చారని ఆరోపించారు.వివేకానందరెడ్డి బతికి ఉంటే తనకు ఎప్పటికైనా అడ్డే అని అవినాష్ భావించారని షర్మిల తెలిపారు. వివేకా హత్యను గుండెపోటు అని ప్రచారం చేశారని, ఆ తరువాత వివేకాను సునీత భర్త హత్య చేశాడని అవినాష్రెడ్డి చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కేసును అడ్డం పెట్టుకుని వైఎస్ జగన్ సీఎం అయ్యారని ఆరోపించారు. వివేకా హత్యపై వైసీపీ నాయకులు వెలివేస్తేనే సునీత ఒంటిరి పోరాటం చేస్తోందని, మీరు న్యాయం చేయనందునే సునీతకు కర్మ పట్టిందని అన్నారు.సునీతకు సీబీఐ, బీజేపీ అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు.

# ఈవీ కారుకు మంటలు, పేలిన గ్యాస్ సిలిండర్లు.. ఏడుగురు సజీవ దహనం



భోపాల్ మార్చ్ 18 ;: ఛార్జింగ్ పాయింట్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈవీ కారుకు మంటలు రాజుకున్నాయి. ఆ వాహనం నుంచి బిల్డింగ్కు మంటలు వ్యాపించాయి. ఒక ఇంట్లో ఉంచిన గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ నేపథ్యంలో మంటల్లో కాలిపోయి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో ముగ్గురికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్లోని ఇండోర్లో ఈ సంఘటన జరిగింది. బుధవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇండోర్లోని బెంగాలీ స్క్వేర్ సమీపంలోని ఒక బిల్డింగ్లో అగ్నిప్రమాదం జరిగింది. పుగాలియా కుటుంబానికి చెందిన బిల్డింగ్ సెల్లార్లో ఉన్న ఎలక్ట్రిక్ వాహనం (ఈవీ) ఛార్జింగ్ పాయింట్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆ కారులో మంటలు చెలరేగాయి. నిమిషాల్లోనే మూడు అంతస్తుల నివాస భవనమంతా మంటలు వ్యాపించాయి.కాగా, ఆ బిల్డింగ్లోని ఒక ఇంట్లో 12కు పైగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచారు. మంటలు వాటికి వ్యాపించాయి. సుమారు నాలుగు గ్యాస్ సిలిండర్లు వరుసగా పేలాయి. గ్యాస్ సిలిండర్ల పేలుడు ధాటికి ఆ ప్రాంతం స్వల్పంగా కంపించింది.పేలుళ్ల తీవ్రత వల్ల భవనంలో కొంత భాగం కూలిపోయింది. గ్యాస్ సిలిండర్ల పేలుళ్ల శబ్దానికి స్థానికులు భయాందోళన చెందారు.మరోవైపు మంటలు చెలరేగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ ఇంట్లో ఉన్న ఎలక్ట్రిక్ డోర్ లాక్ అయ్యింది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు క్లిష్టమయ్యాయి. ఆ ఇంట్లో నివసించేవారు లోపల చిక్కుకుపోయారు. మంటల్లో కాలి ఏడుగురు వ్యక్తులు సజీవ దహనమయ్యారు. ముగ్గురిని స్థానికులు కాపాడారు. కాలిన గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ అగ్ని ప్రమాదం గురించి తెలుసుకున్న ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ఆ ఇంటికి వచ్చిన బంధువులు రాత్రివేళ అక్కడ బస చేసిన సమయంలో ఈ విషాదం జరిగింది. ఏడుగురు వ్యక్తులు సజీవ దహనమైనట్లు ఇండోర్ కలెక్టర్, ఎస్పీ తెలిపారు. సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# సీఎం పదవి ఆఫర్ చేసిన జాతీయ పార్టీ.. తిరస్కరించిన టీవీకే చీఫ్ విజయ్



చెన్నయ్ మార్చ్ 18 ;టీవీకే అధినేత, నటుడు విజయ్కు తమిళనాడులో ఒక జాతీయ పార్టీ సీఎం పదవి ఆఫర్ చేసిందని టీవీకే నేత అధవ్ అర్జున అన్నారు. అయితే, అది ఏ పార్టీయో వెల్లడించలేదు. ఆయన వ్యాఖ్యల్ని బట్టి, అది జాతీయ పార్టీ అని స్పష్టమవుతోంది. అయితే, ఈ ఆఫర్ను విజయ్ తిరస్కరించినట్లు అర్జున తెలిపారు. తమిళనాడు ఎన్నికల్లో టీవీకే పార్టీ ప్రభావాన్ని కాదనలేం. ఆ పార్టీ అధినేత, నటుడు విజయ్కు ఉన్న ఫాలోయింగ్ తప్పకుండా ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుంది. ఆయన పార్టీ అధికారంలోకి వస్తుందా.. రాదా అంటే ఇప్పుడే చెప్పలేం. కానీ, ఓటర్లను ప్రభావితం చేయగలదు.అందుకే విజయ్ను తమ వైపు తిప్పుకొనేందుకు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయన్నది ఒక ప్రచారం. ఇటీవల పలు సందర్భ?ల్లో కాంగ్రెస్ నేతలు విజయ్ పట్ల సానుకూలంగా మాట్లాడారు. ఇదే సమయంలో బీజేపీ నేతలు కూడా విజయ్ను తమవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నించారని ప్రచారం మొదలైంది. మొదట ఆయనకు డిప్యూటీ సీఎం పదవిని బీజేపీ ఆఫర్ చేసిందని ప్రచారం జరిగింది. ఇదే అంశంపై టీవీకే నేత ఆదవ్ అర్జున మాట్లాడారు. ఒక జాతీయ పార్టీ విజయ్కు సీఎం పదవి ఆఫర్ చేసిందని వెల్లడించారు. అంతేకాదు.. మొదట 50 సీట్ల నుంచి మొదలై 90 సీట్లు, ఆపై సగం సీట్ల వరకు ఇచ్చేందుక సిద్ధమైనట్లు తెలిపారు. అయితే, సీఎం పదవి కోసం విజయ్ ఢిల్లీ ముందు తలవంచబోరని చెప్పారు. ఈ ఆఫర్ను విజయ్ తిరస్కరించారని అర్జున అన్నారు.అది ఏ పార్టీయో చెప్పకపోయినప్పటికీ బీజేపీయే అని కొందరు టీవీకే నేతలు అంటున్నారు. ఇటీవల విజయ్ కూడా ఈ ఎన్నికల వరకు తమ పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేశారు. వచ్చే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామన్నారు. విజయ్ పార్టీతో తమ పార్టీ చర్చలు జరపడం లేదని ఏఐఏడీఎంకే కూడా ఇటీవల స్పష్టం చేసింది. బీజేపీ మాత్రం అధికార డీఎంకేను ఓడించాలంటే పొత్తు అవసరం అని భావిస్తోంది. ఈ ఎన్నికల్లో మాత్రం విజయ్ పార్టీ టీవీకే ఒంటరిగానే పోటీ చేసే అవకాశాలున్నాయి. విజయ్ తన పార్టీ అభ్యర్థుల జాబితాను ఒకట్రెండు రోజుల్లో విడుదల చేసే అవకాశాలున్నాయి. విజయ్ పెరంబూర్ నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. పార్టీకి చెందిన మరో కీలక నేత ఎన్ ఆనంద్ టీ నగర్ నుంచి, జనరల్ సెక్రెటరీ అధవ్ అర్జున విల్లివక్కం నుంచి పోటీ చేస్తారు. 234 సీట్లున్న తమిళనాడు అసెంబ్లీకి ఏప్రిల్ 23న ఎన్నిక జరగనుంది. మే 4న ఫలితాలుంటాయి

# తమిళనాడు ఎన్నికల బిజెపి ఎస్సీ మోర్చా కో–ఇంచార్జ్ గా 'ఎస్. కుమార్' నియామకం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ మార్చ్ 18 ;భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్న 'శ్రీ ఎస్. కుమార్' గారికి పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. తమిళనాడులో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని, ఆ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఎన్నికల సహ–ప్రభారీ (కో–ఇంచార్జ్) గా ఆయనను నియమిస్తూ బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య ఉత్తర్వులు జారీ చేశారు. తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, కేరళం రాష్ట్రాలకు కూడా ఎస్సీ మోర్చా తరపున ప్రభారీలను, సహ–ప్రభారీలను నియమించారు. ఇందులో భాగంగా తమిళనాడు రాష్ట్రానికి ప్రభారీగా శ్రీ శంభునాథ్ తుండియా గారిని, సహ–ప్రభారీలుగా ఎస్. కుమార్ ని మరియు ఎస్. మునిస్వామి (మాజీ ఎంపీ) గారిని నియమించారు.ఎస్. కుమార్ గత కొంతకాలంగా ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన పనితీరును గుర్తించిన పార్టీ నాయకత్వం, తమిళనాడు ఎన్నికల్లో ఓటర్లను సమన్వయం చేసుకుంటూ, పార్టీ విజయానికి వ్యూహరచన చేసేందుకు ఈ కీలక బాధ్యతను కట్టబెట్టింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ నాయకత్వానికి ఎస్. కుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 20న కాచిగూడఉచిత మెగా వైద్య శిబిరం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మార్చ్ 18 ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఈ నెల 20న కిమ్స్ సన్ షైన్ సహకారంతో కాచిగూడలోని మున్నూరు కాపు విద్యార్థి గృహంలో నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక ట్రస్టీ కుటుంబ సభ్యులు దడువై రాఘువేం దర్ తెలిపారు. సోమవారం ఆకుల పాండురంగారావు, మంద సూర్యప్ర కాష్, రాధాకృష్ణ, డా.రామచందర్, డా. అనురాధ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

# హైదరాబాద్ నగరం లో ట్రాఫిక్ చలాన్ వివాదం

## పౌరుల హక్కులపై పోలీసుల ఉక్కుపాదం




హైదరాబాద్ , మార్చి 18 (); : నగర ట్రాఫిక్ అమలు విధానాలపై మరోసారి వివాదం చెలరేగింది. వెస్ట్ మారేడ్‌పల్లి ప్రాంతంలో ఒక పౌరుడికి విధించిన ట్రాఫిక్ చలాన్ నేపథ్యంలో, పోలీసుల ప్రవర్తన మరియు అమలు పారదర్శకతపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సమాచారం ప్రకారం, మార్చి 17 సాయంత్రం సుమారు 8 గంటల సమయంలో, ఆ పౌరుడు తన సహచరునితో కలిసి ఒక ఆహార కేంద్రం సమీపానికి వెళ్లాడు. అక్కడ ఇప్పటికే అనేక వాహనాలు ఒక లేన్‌లో నిలిపివుండటంతో, తాను కూడా అదే విధంగా వాహనాన్ని పార్క్ చేశానని తెలిపాడు. ఆ ప్రాంతం గురించి అవగాహన లేకపోవడం, అలాగే ఎటువంటి "నో పార్కింగ్" బోర్డులు లేకపోవడం కారణంగా ఇది సాధారణ పార్కింగ్ ప్రదేశమని భావించాడని పేర్కొన్నాడు.అదనంగా, ఆ ప్రదేశంలో ఫుట్‌పాత్ పూర్తిగా ఒక పాన్/సిగరెట్ దుకాణం ఆక్రమణలో ఉండటంతో, అది వాస్తవంగా నడిచే మార్గమా లేదా పార్కింగ్ స్థలమా అన్న సందేహం కలిగిందని ఆయన చెప్పారు.తరువాత తిరిగి వచ్చేసరికి, ట్రాఫిక్ పోలీసులు వాహనాన్ని అక్కడి నుంచి కదిలించినట్లు గమనించగా, పూర్తి స్థాయిలో టోయింగ్ చేయకుండానే చలాన్ విధించారని ఆరోపించారు. ముఖ్యంగా, వాహనం టోయింగ్ వాహనంలో ఎక్కించకపోయినా, కేవలం రోడ్డుపైకి జరిపినప్పటికీ "టోయింగ్ ఛార్జీలు" చలాన్‌లో చేర్చడం వివాదాస్పదంగా మారింది.పౌరుడు కారణం అడిగినప్పుడు, "ఇది నో పార్కింగ్ ప్రాంతం" అని చెప్పినప్పటికీ, సరైన సూచనలు లేకుండా ప్రజలు ఎలా గుర్తిస్తారు అనే ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వకుండా, విధిలో ఉన్న పోలీస్ సిబ్బంది అహంకారంగా స్పందించినట్లు ఆరోపించారు. అంతేకాకుండా, "ఇక్కడినుంచి వెళ్లకపోతే బీమా సంబంధిత మరిన్ని చలాన్లు వేస్తాను" అని బెదిరించినట్లు తెలిపారు.ఈ ఘటన పట్ల ఆ పౌరుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ వ్యవస్థ పౌరుల మాట వినకుండా, చలాన్లు విధించడం ద్వారా అధికార దుర్వినియోగం జరుగుతోందని విమర్శించారు. ఒకవేళ సమస్యను అధికారుల ముందుంచినందుకు పౌరుడిని లక్ష్యంగా చేసుకుంటే, అది న్యాయవ్యవస్థ మరియు పౌర హక్కుల పరిరక్షణలో వైఫల్యంగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.పౌరుడు చలాన్ మొత్తాన్ని చెల్లించి విషయాన్ని ముగించవచ్చని ఉన్నప్పటికీ, బాధ్యత గల పౌరుడిగా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం తన హక్కు మరియు కర్తవ్యం అని చెప్పారు. పోలీస్ సిబ్బంది ప్రజలతో మర్యాదగా, స్పష్టంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం ఈ ఘటనపై ట్రాఫిక్ శాఖ నుంచి ఎటువంటి అధికారిక స్పందన రాలేదు. చలాన్ రద్దు అవుతుందా లేదా అన్నది స్పష్టత లేని పరిస్థితి నెలకొంది.ఈ సంఘటన నగరంలో ట్రాఫిక్ అమలు విధానాలు, స్పష్టమైన సూచనల అవసరం, మరియు పౌరులతో అధికారుల వ్యవహార శైలిపై విస్తృత చర్చకు దారితీస్తోంది.

# ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలకు రాంచందర్ రావు శుభాకాంక్షలు



హైదరాబాద్ మార్చ్ 18 ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ శుభసందర్భంగా విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ ఆశలు, ఆకాంక్షలకు శ్రీకారం చుడుతుందని, ఈ పండుగ ప్రతి ఇంటికి సంతోషం మరియు శాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.రైతులకు ప్రధానమైన పండుగ. ఈ పండుగ రైతుల జీవితాలలో ఆనందాలు నింపాలని సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానన్నారు..2026 సంవత్సరం ప్రతి బీజేపీ కార్యకర్తకు ప్రత్యేకమైనదని, ఎందుకంటే ఇది భారతీయ జనసంఘ్ స్థాపన జరిగి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఒక గర్వకారణమని ఆయన తెలిపారు. ఈ మైలురాయి పార్టీ కార్యకర్తలందరికీ ప్రేరణనిచ్చే సందర్భమని, జాతీయత, సేవాభావం, ప్రజల పట్ల అంకితభావంతో కూడిన సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని గుర్తు చేస్తుందని అన్నారు.ఈ ఉగాది ప్రతి కార్యకర్తను సమాజ సేవలో, దేశ సేవలో మరింత క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు ప్రేరేపించాలని ఎన్. రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# పిఎస్ఎం కంపెనీలో ఉచిత మెడికల్ క్యాంప్



హైదరాబాద్ మార్చ్ 18 ;: డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ రోజు పిఎస్ఎం కంపెనీ ప్రాంగణంలో ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. జి. మాధవి ఆద్వర్యం లో నిర్వహించబడిన ఈ క్యాంప్‌లో కంపెనీ ఉద్యోగులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత (డెంటల్) పరీక్షలు మరియు కంటి పరీక్షలు కూడా నిర్వహించారు. అలాగే అవసరమైన వైద్య సలహాలు మరియు ఉచిత మందులు అందజేశారు.ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వైద్య బృందం, వాలంటీర్లు మరియు పిఎస్ఎం కంపెనీ యాజమాన్యానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజపరివర్తన ప్రధానంగా ధ్యేయంగా ముందుకు వెళుతున్న ఆర్ఎస్ఎస్

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్




హైదరాబాద్ మార్చ్ 18 );హిందూ సంఘటనం దిశగా వ్యక్తి నిర్మాణం ఆధారంగా స్వయంసేవకులను తీర్చిదిద్దుతూ సమాజపరివర్తన ప్రధానంగా సంఘ కార్యం నడుస్తోందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తెలంగాణ ప్రాంత కార్యదర్శి శ్రీ కాచం రమేశ్ అన్నారు. బుదవారం బర్కత్ పుర కేశవనిలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ హర్యానాలోని సమాల్ఖాలో మార్చి 13 నుంచి 15 తేదీల మధ్య జరిగిన ఆర్ఎస్ఎస్ అఖిల భారత ప్రతినిధి సభల నేపథ్యంలో సంఘ్ శతాబ్ది సంవత్సరం సందర్భంగా తెలంగాణలోను, దేశవ్యాప్తంగాను చేపట్టనున్న ప్రత్యేక కార్యక్రమాల గురించి మీడియాకు వివరించారు. ఆర్ఎస్ఎస్‌ని స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన తరుణంలో సంఘ భావజాలం, సంఘ్ సిద్ధాంతాలను సమాజంలోకి మరింత వేగంగా తీసుకువెళ్లేందుకు, మరెన్నో ప్రత్యేక కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్న వేళ అఖిల భారత ప్రతినిధి సభలు జరిగాయన్నారు. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ అనేక రకాల సమస్యలు, అవకాశాల నడుమ సంస్థ వృద్ధి చెందుతూ వచ్చిందన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో గత విజయదశమి శుభావసరాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. వాటితో పాటు శతాబ్ది సంవత్సర కార్యక్రమాలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ విభిన్న కార్యక్రమాలలో కార్యకర్తలు విశాలమైన ప్రణాళికతో, కష్టపడి పనిచేయడంతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. సమాజంలోని బంధువులు కూడా హర్షపూర్వకంగా వాటిని స్వాగతించి సహకారం, మద్దతు అందించారు. సంఘ నిర్మాణంలో సమాజంలోని వివిధ వర్గాలు, స్థాయిలకు చెందిన బంధువులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో గొప్ప సహకారం అందించారు. ఈ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించడం ద్వారా సంఘానికి సంస్థాగతంగా ఎంతో లాభం కలిగింది. సమాజంలోని చిన్న చిన్న స్థాయిల వరకు చేరుకోవడంలో మంచి విజయాన్ని సాధించాం. గృహ సంపర్క కార్యక్రమం ద్వారా సంఘం యొక్క ఆలోచనలు దూర ప్రాంతాల వరకు, ఇంటింటికి చేరాయి. సద్భావ సమావేశాలు,పౌర సమావేశాల ద్వారా సమాజంలో సానుకూల ఆలోచనలు, కార్యచైతన్యం పెరిగింది. సంఘం చేస్తున్న పనిని ప్రజలు సమగ్రంగా అర్థం చేసుకుంటూ దేశ జీవితంలో సంఘం నుండి మరింత సేవలను ఆశిస్తున్నారు. "పంచ పరివర్తన" వంటి అంశాలకు కూడా విస్తృత స్వాగతం లభించింది. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి మరియు సామాజిక కార్యాలపై ఆసక్తి పెరుగుతోందన్నారు. 2025--26 సంవత్సరం శతాబ్ది సంవత్సరం కావడంతో శతాబ్ది కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని పర్యటనల ప్రణాళిక రూపొందించబడింది. మొత్తం 22 ప్రాంతాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ గారి పర్యటనలు జరిగాయి. సామాజిక సద్భావ సమావేశాలు, ప్రముఖ పౌరులతో సమావేశాలు, హిందూ సమ్మేళనాలు, సమాజంలో ప్రభావవంతులైన వ్యక్తులతో సంభాషణలు వంటి కార్యక్రమాలు అన్ని ప్రాంతాలలో నిర్వహించబడ్డాయి. కొన్ని ప్రాంతాలలో యువ పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు మరియు జనజాతి బంధువులతో ప్రత్యేక సంభాషణ కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. సంఘం 100 సంవత్సరాల ప్రయాణాన్ని ప్రజల ముందుంచి వారి సందేహాలకు సమాధానం ఇచ్చి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశంలోని నాలుగు మహానగరాలు - ఢిల్లీ, బెంగళూరు, కోల్కతా, ముంబైలో "సంఘం 100 సంవత్సరాలు - కొత్త దిశలు" అనే అంశంపై ఉపన్యాస శ్రేణులు నిర్వహించబడ్డాయి. సమాజంలోని ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించారు. వివిధ దేశాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మొత్తం 55 దేశాలకు చెందిన విద్యా, పరిపాలన, పరిశ్రమ మరియు సామాజిక రంగాల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారన్నారు.గృహ సంపర్క కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మోహన్ భాగవత్ ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని ఆమె నివాసంలో కలుసుకొని సంఘ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఇతర ప్రముఖులతో కూడా సమావేశాలు జరిగాయి. అండమాన్, రాయపూర్, సోనేపూర్ మరియు దేవగిరి ప్రాంతాలలో నిర్వహించిన హిందూ సమ్మేళనాలలో పాల్గొన్నారు. ఫిబ్రవరిలో పఠాన్కోట్ మరియు అంబాలాలో స్వయంసేవకుల ఏకీకరణ కార్యక్రమాలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధ్యాత్మిక, ధార్మిక రంగాల ప్రముఖులతో సమావేశమై వారి ఆశీర్వాదాలు పొందారు. ముని మహాశ్రమణ్ జీ, ముని రత్నసుందర్ జీ, పూరీ పీఠ శంకరాచార్య నిశ్చలానంద సరస్వతి జీ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన శ్రీ శ్రీ రవిశంకర్ జీ, రామదేవ్ మిషన్‌కు చెందిన దాజీ పటేల్ జీ, యోగి భావనాథ్ జీ, ప్రసిద్ధ కథాకారుడు రమేశ్ భాయ్ ఓజా జీ, జగద్గురు వివేకానంద సరస్వతి జీ వంటి ప్రముఖులను కలుసుకొని వారి ఆశీర్వాదాలు పొందారు.సంఘ్ 1925లో ప్రారంభమైనప్పటి నుంచీ అనేక రకాల సవాళ్ళు, అవకాశాల నడుమ సంస్థ వృద్ధి చెందుతూ వచ్చింది. దేశవ్యాప్తంగా మొత్తం 55,683 స్థలాల్లో ~ూా దైనందిన శాఖలు 88,949 నడుస్తున్నాయి. గడచిన ఐదారేళ్ళుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరుగుతోంది. వీటితో పాటు 32,606 శాఖా మిలన్లు (వీక్లీ), 13,211 నెలవారీ శాఖలు (మండలి) నడుస్తున్నాయని, మొత్తంగా దైనందిన శాఖలు, మిలన్లు, మండలితో కలిపి 1,90,449 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.తెలంగాణలో మొత్తం 2,112 స్థలాలలో 3,492 శాఖలు నడుస్తుండగా గతేడాదితో పోల్చితే 375 కొత్త శాఖలు ప్రారంభమయ్యాయని, వారంవారీ సాప్తాహిక్ మిలన్లు 337, నెలవారీగా 69 శాఖలు జరుగుతున్నాయని వివరించారు.అఖిలభారత స్థాయిలో కార్యస్థితి (2026):మొత్తం మండలాలు: 59,004శాఖాయుక్త: 32,305పూర్ణ: 2,620తెలంగాణ:మండలాలు: 1,616.

శాఖాయుక్త: 1,329బస్తీలు: 1504శాఖాయుక్త: 1244ప్రస్తుతం సేవాఅఖిల భారతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు 96045మన ప్రాంతం లో సేవా773 స్థలలో 1823 కార్యక్రమాలుహిందూ సమ్మేళనాలు37/46 ప్రాంతాల సమాహారం స్థలాలు. గ్రామాలు 23,143 (తెలంగాణ 1000 అంచనా)బస్తీలు 13,905 (తెలంగాణ 1000 అంచనా)పాల్గొన్నవారు 1,55,95,124పురుషులు 1,93,40,087 మొత్తం 3,49,35,211 (తెలంగాణ 15,00,000 అంచనా)ప్రతిష్ఠిత వ్యక్తుల కార్యక్రమాలు: 46ఆహ్వానితులు 15,983పురుషులు 7,814

మాతలు 557మొత్తం 8,371సంఘ శతాబ్ది -- విజయదశమి అఖిలభారత:ఉత్సవాలు 62,555తరుణ 27,08,186బాల 5,36,955మొత్తం 32,45,141గణవేష 25,45,818తెలంగాణ:ఉత్సవాలు 4,507

తరుణ 2,00,532బాల 53,748 మొత్తం 2,54,280మహిళలు 39,611గణవేష 78,184జనసంపర్క అభియాన్

37/46 ప్రాంతాల

న వూ వ ా ర ం అ ఖి ల భ ా ర త : గ్రా వూ లు : 3,89,465బస్తీలు: 31,143ఇళ్ళు: 10,02,12,162

కరపత్రాలు: 9,11,88,203పుస్తకాలు: 84, 13,552తెలంగాణ:గ్రామాలు: 8,126బస్తీలు: 1,504ఇళ్ళు: 24,98,347

కరపత్రాలు: 29,00,000పుస్తకాలు: 1,30,000విశేష వ్యక్తులు: 3,560జట్లు: 10,771 అని వివరించారు.

# రీల్స్ కోసం బెంగళూరు లో ఓ కూతురు తన తండ్రి ప్రాణాలతో చెలగాటం

## తండ్రిని గోనె సంచిలో కుక్కి కొరియర్ చేయబోయిన కూతురు

## బస్తాలో ఏదో కదులుతున్నట్లు సిబ్బంది గమనించిన సిబ్బంది

## పోలీసులకు పిర్యాదు.. యువతిని అదుపులోకి తీసుకుని పోలీసులు





బెంగళూరు మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రీల్స్ కోసం బెంగళూరు లో ఓ కూతురు తన తండ్రి ప్రాణాలతో చెలగాటం ఆడింది. ప్రయాణానికి బస్సు టికెట్లు దొరక్కపోతే పడే ఇబ్బందులను చెప్పడానికి.. తన తండ్రిని గోనె సంచిలో కుక్కి కొరియర్ చేయబోయింది. కానీ గోనె సంచిలో ఏదో కదులుతున్నట్లు సిబ్బంది గమనించడంతో విషయం బయటపడింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.బెంగళూరులోని హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్ ప్రాంతంలో నివసించే ఓ యువతి.. తన తండ్రిని పెద్ద బస్తాలో కుక్కింది. ఆ తర్వాత బస్తాకు దారం గట్టి.. ఓ ప్రైవేటు కొరియర్ సంస్థకు కాల్ చేసింది. తన వద్దర భారీ పార్సిల్ ఉందని డెలివరీ చేయాలని కోరారు. దీంతో యువతి ఇంటికి చేరుకున్న కొరియర్ సిబ్బంది బస్తాను నేరుగా కొరియర్ ఆఫీసుకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో బస్తాలో ఏదో కదులుతున్నట్లు సిబ్బంది గమనించారు. దీంతో ఆఫీసుకు వచ్చాక బస్తాను తెరవాలని యువతిని కోరారు. అందుకు ఆమె నిరాకరించడంతో స్వయంగా సిబ్బంది గోనె సంచిని తెరిచి చూడగా.. అందులో ఓ వ్యక్తి కనిపించాడు.ఈ వ్యవహారంపై పోలీసులకు కొరియర్ సిబ్బంది సమాచారం అందించారు. కొరియర్ ఆఫీసుకు వచ్చిన పోలీసులు.. గోనె సంచిలోని వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. కాగా, సదరు యువతిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా.. కేవలం రీల్స్ కోసమే ఈ పనిచేశానని తెలిపింది. దీంతో సదరు కుటుంబానికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు.ఈ క్రమంలో క్షమాపణలు చెబుతూ యువతి ఓ వీడియో చేసింది. ఉగాది, రంజాన్ వంటి పండుగల సమయంలో బస్సు టికెట్లు తరచుగా అందుబాటులో ఉండవు. ఆ సమయంలో ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులను తెలియజేయడానికే ఈ వీడియో చేశానని యువతవి అందులో పేర్కొన్నారు. అందులో సదరు యువతి, ఆమె అత్త, భర్త ఉన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com